-ఐఐటి హైదరాబాద్ బృందంతో అధ్యయనం
-బనకచర్లకు అనుమతులు లేవన్న అధికారులు
-అవసరమైతే గోదావరి బోర్డుకు ఫిర్యాదు
-ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ సమీక్ష



# పోలవరంతో భద్రాచాలనికి ముప్పు

వ్యవసాయ భూములకే రైతుభరోసా
ఎకరాకు 12 వేలు ఇవ్వాలని నిర్ణయం
భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు సాయం
జనవరి 26 నుంచి పథకాల అమలుకు నిర్ణయం
మీడియా సమావేశంలో సీఎం రేవంత్



# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా

2వ పేజీలో...



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 04 : బిఆర్ఎస్ బిసి నినాదం ఎత్తుకుంది. కవిత సవాళ్లు విసురుతోంది. ఇవి నిజమూనా..అయితే..రాజకీయాల నుంచి తప్పకుంటానంటూ కవిత సవాళ్లు చేస్తోంది. దీంతో ఆమెపై కాంగ్రెస్ ఎదురుదాడి చేస్తోంది. పదేళ్లు బిసిలను దూరం పెట్టిన ఘనులని ఎదురుదాడితో కాంగ్రెస్ విమర్శలు చేస్తోంది. రానున్న స్థానిక ఎన్నికల్లో గెలిస్తేనే..బిఆర్ఎస్ నిలుస్తుంది. లేకుంటే ఇప్పడున్న పరిస్థితి కన్నా దారుణంగా ఉంటుంది. అందుకే బిసి నినాదాన్ని ఎత్తుకుంది. పార్టీలో ఉండేవారు జరుకోకుండా ఉండాలన్న కసరత్తు చేస్తున్నారు. ఎదురుదాడితో పాటు, రైతు భరోసా, బిసి నినాదంతో ముందుకు సాగుతున్నారు. అయితే కెసిఆర్ మారోమారు రంగంలోకి దిగాలని కేడర్ కోరుకుంటోంది. ఉద్యమం నాటి కెసిఆర్‌ను చూస్తారని అంటున్నా..ఆయన పెద్దగా కదిలి రావడం లేదు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉండదని, ఎన్నికల తరవాత గందరగోళం ఏర్పడుతుందని అంటున్నారు.

# మునుపటి చరిష్మా మళ్లీ వచ్చేనా

2వ పేజీలో...

బిసి నినాదంతో బిఆర్ఎస్ యత్నం
స్థానిక ఎన్నికలు లక్ష్యంగా రాజకీయం

# తెలుగు అంతరించే ప్రమాదం



2వ పేజీలో...

ప్రాథమిక స్థాయి వరకు తెలుగులోనే బోధన
తెలుగులో కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు
సినిమా పేర్లు తెలుగులో ఉండాల్సిందే
ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల్లో కిషన్ రెడ్డి

4వ పేజీలో...




# హైడ్రా మరో కీలక నిర్ణయం

సమస్యలు పరిష్కరించేందుకు హైడ్రా గ్రీవెన్స్

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 4 : హైడ్రా మరో కీలక నిర్ణయం తీసుకుంది. సమస్యలను పరిష్కరించేందుకు హైడ్రా గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేశారు. ఎల్లుండి (జనవరి 6) నుంచి హైడ్రా ప్రధాన కార్యాలయం బుద్ధ భవన్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ తొలిసారిగా ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదు స్వీకరించనున్నారు. ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్న 2:00 గంటల వరకు ఫిర్యాదులను హైడ్రా చీఫ్ స్వీకరించనున్నారు. అలాగే వారం రోజుల్లో హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నారు. సంక్రాంతి నుంచి హైడ్రా పోలీస్ స్టేషన్ అందుబాటులోకి రానుంది.



# కేటీఆర్ అరెస్ట్ తప్పదా..!!

4వ పేజీలో...



# ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను.. పట్టించుకోని కాంగ్రెస్

- గ్రామాల నుంచి పట్టణలకు పెరిగిన వలసలు
- గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో ప్రధాని మోడీ

2వ పేజీలో...



-ఒక్క చీర ఇచ్చి వందల సార్లు చెప్పకున్న బీఆర్ఎస్
-యూట్యూబ్ ఛానెల్స్ ప్రభుత్వంపై బురద జల్లుతున్నరు
- మంత్రి సీతక్క వెల్లడి

# రేవంత్ రెడ్డి కృషి మహిళల అభ్యున్నతికే

రంగారెడ్డి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 4:రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం లో పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క పలు అభివృద్ధి, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఫరూఖ్ నగర్ మండలం లోని మదురాపూర్ గ్రామం లో 8 కోట్ల వ్యయంతో వేయనున్న బిటి రోడ్డు పనులతో పాటు, 50 లక్షలతో నిర్మించిన జనరల్ కమ్యూనిటీ హాల్, మహిళా సమాఖ్య బిల్డింగ్ లను మంత్రి సీతక్క ప్రారంభించారు. అనంతరం మహిళా సంఘాలకు 50 కోట్ల రుణాల చెక్కులను పంపిణీ చేశారు. నందిగామ మండలం లో 22 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మంత్రి వెంట షాద్ నగర్, కల్వకుర్తి ఎంఎల్ఏ లు విర్లపల్లీ శంకర్,కసిరెడ్డి నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

వ్యవసాయేతర భూములను మినహాయించారు. రాళ్లూ, రప్పలు, కొండలు, రోడ్లో పోయిన భేములు, క్రషర్లు నిర్వహిస్తునన భూములు, ప్రభుత్వం సేకరించిన భూములు ఉన్నాయి.



కేబినెట్ సమావేశంలో తీసుకున్న ఈ కీలక నిర్ణయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రకటించారు. గత ప్రభుత్వ నిర్ణయాలు సమీక్షించుకుంటే పోతే కెసిఆర్ కుటుంబం వెయ్యేళ్లు జైలులో మగ్గాల్సి ఉంటుందని అన్నారు. అందువల్ల గతంలో జరిగిన తప్పిదాల జోలికి పోకుండా ఇప్పుడు స్పష్టమైన విధానంతో ముందుకు వెళుతున్నామని కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత మంత్రి వర్గ నిర్ణయాలను సీఎం రేవంత్ రెడ్డి మీడియాకు వివరించారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26నుంచి దీనిని అమలు చేస్తామని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తవుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. 'తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి నూతన సంవత్సరంలో మంచి జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా ఇస్తాం. ప్రతి ఎకరాకు ఏడాదికి రూ.12వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ పథకానికి 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' అని నామకరణం చేశాం. జనవరి 26 నుంచి రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేస్తాం' అని సీఎం ప్రకటించారు. రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా పథకం వర్తింప జేస్తామని స్పష్టం చేశారు. ఇందులో అనుమానాలకు తావులేదన్నారు. ఇదే సందర్భంలో సాగు చేయని భూములకు రైతు భరోసా ఇవ్వమని కూడా స్పష్టం చేశారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీ నుండి ఈ పథకం అమలు చేస్తామని ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో శనివాతెలంగాణ కేబినెట్ భేటీ అయ్యింది. ఈ సమావేశంలో రైతు భరోసా విధివిధానాలకు సంబంధించి కేబినెట్ సబ్ కమిటీ ఇచ్చిన నివేదికపై మంత్రి మండలి సుధీర్ఘ చర్చించింది. దీనితో పాటు పలు కీలక నిర్ణయాలకు మంత్ర మండలి ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను సీఎం రేవంత్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరానికి ఏటా రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. భూమి లేకున్న రైతు భరోసా ఇస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చేశారు. భూమిలేని కుటుంబాలకు ఏడాదికి రూ.12వేలు ఇస్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరిట భూమిలేని కుటుంబాలకు సాయం అందజేస్తున్నట్లు ప్రకటించారు. కొత్త రేషన్ కార్డులు అందజేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రూ. 10 వేల నుంచి రూ. 12 వేలకు రైతు భరోసా పెంచి ఇస్తున్నట్లు తెలిపారు. జనవరి 26 నుంచి కొత్త పథకాలు అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. వ్యవసాయ యోగ్యం కాని భూములకు రైతు భరోసా ఇవ్వమని తేల్చిచెప్పారు. గుట్టలు, రోడ్లు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు రైతు భరోసా ఇవ్వమని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కొత్త రేషన్‌కార్డులు, సమగ్ర కులగణనపై భేటీలో చర్చించారు. భూమిలేని పేదలకు భృతి, సన్నబియ్యం పంపిణీపై చర్చించారు. టూరిజం, క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ, సాగునీటి సంఘాల పునరుద్ధరణపై చర్చించారు. ఫిబ్రవరి నుంచి సన్నబియ్యానికి కేబినెట్ ఆమోదించింది. టూరిజం పాలసీకి తెలంగాణ కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఆంక్షలు లేని రైతు భరోసాకు ఆమోదం తెలిపింది. సంక్రాంతి కానుకగా రైతు భరోసా అమలు చేస్తున్నట్లు స్పష్టం చేసింది. పంచాయతీరాజ్‌లో 508 కారుణ్య నియామకాలు చేపడుతున్నట్లు తెలిపింది. కొత్త గ్రామ పంచాయతీలకు కేబినెట్ ఆమోదించింది.

బృందం అధ్యయనం చేయనుంది. 2022లో వచ్చిన వరదల వల్ల భద్రాచలం ముంపునకు గురైందని, 27 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చిందని అధికారులు సీఎం దృష్టికి తసుకెళ్లారు. ఏపీ ప్రభుత్వం కొత్తగా బనకచర్ల ప్రాజెక్టు చేపడుతోందని.. ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని అధికారులు సీఎంకు వివరించారు. తెలంగాణ అభ్యంతరాలను ఏపీ సీఎస్‌కు తెలపాలని, అవసరమైతే గోదావరి బోర్డు, కేంద్ర జలశక్తిశాఖకు లేఖలు రాయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ ఉన్నతాధికారుల తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటి పారుదల శాఖ) ఆదిత్యనాథ్ దాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం కీలక ఆదేశాలు ఇచ్చారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో తెలంగాణ పైన పడే ప్రభావంపై ఐఐటీ హైదరాబాద్ టీంతో నివేదిక తయారు చేయించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారు. నెల రోజుల్లో సమగ్ర నివేదిక తయారు చేయాలని తెలిపారు. ఐఐటీ హైదరాబాద్ టీంతో కో ఆర్డినేషన్ కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. పోలవరం నిర్మాణంతో భద్రాచలం దేవాలయానికి ఏర్పడే ముప్పుపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా చేపట్టిన గోదావరి బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ ప్రాజెక్ట్ పైన ఇటీవల ఏపీ ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని తెలిపారు. వరద జలాల ఆధారంగా నిర్మిస్తున్న ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని అధికారులు సీఎంకు తెలియజేశారు.

# కమలా హ్యారిస్ పొరపాటు

## ప్రతిజ్ఞలో తడబాటు...సోషల్ మీడియాలో వైరల్



న్యూయార్క్, జనవరి4 : అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ ఓడిపోయిన తరవాత తొలిసారిగా జరిగిన కాంగ్రెస్ ప్రారంభం సందర్భంగా నిర్వహించిన విధేయత ప్రతిజ్ఞలో హారిస్ తడబడ్డారు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. దీంతో ఆమెపై పెద్దఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 119వ కాంగ్రెస్ ప్రారంభం సందర్భంగా సభ్యులు విధేయత ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆ ప్రతిజ్ఞలో 'నేను యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా జెండాకు విధేయత చూపుతాను' అని అభ్యర్థులు వ్యాఖ్యానించాలి. అయితే, హారిస్ జెండాను విస్మరించి ప్రతిజ్ఞ చేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. ఈక్రమంలోనే పలువురు నెటిజన్లు హారిస్ తీరుపై విమర్శలు చేస్తున్నారు. కమలా హారిస్ విధేయత ప్రతిజ్ఞను సలాడ్ చేసేశారని ఒకరు కామెంట్ చేయగా.. 'సెనెట్ ఎ÷-లోర్‌లో విధేయత ప్రతిజ్ఞను తప్పుగా పలికి హారిస్ దేశాన్ని అవమానించారు' అని మరొకరు రాసుకొచ్చారు. 'చరిత్రలో అత్యల్ప ఐక్యూ కలిగిన అధ్యక్ష అభ్యర్థి కమలాహారిస్' అని మరో నెటిజన్ విమర్శించారు. ఇదిలాఉండగా.. కమలాహారిస్‌కు సంబంధించిన మరో వీడియో సైతం వైరల్‌గా మారింది. అందులో సెనెట్‌లో కొత్తగా ఎన్నికైన సభ్యులతో కమలా హారిస్ ప్రతిజ్ఞ చేయిస్తున్నారు. ఆ సమయంలో అక్కడే ఉన్న అమెరికాకు కాబోయే ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ (ఏఅ ÷ఎజీనిఇ।) ఇతర సభ్యులతో కలిసి నవ్వుతూ కనిపించారు. ఈసందర్భంగా అధ్యక్ష ఎన్నికల్లో ఆమె ఓడిపోయిన విషయాన్ని గుర్తుచేస్తూ.. 'అమెరికా ఓ బు÷-లలెట్‌ను తప్పించుకుంది' అని నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (ఆనీనిజీటె ÷సబీపూ) ప్రచార బృందం మాజీ సహాయకుడు చెస్టర్ టామ్ వ్యాఖ్యానించారు. ఇది నెట్టింట తెగ చక్కర్లు కొడుతోంది.

# ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను పట్టించుకోని కాంగ్రెస్



న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, జనవరి4 : వెనకబడిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను గత ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోలేదని ప్రధాని మోడీ విమర్శించారు. దాంతో గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు పెరిగాయన్నారు. ఫలితంగా పట్టణాల్లోనూ పేదరికం పెరిగిపోయిందన్నారు. సమాజంలో ఎన్నో మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య గ్యాప్ పెరుగుతూనే ఉందని ప్రధాని నరేంద్ర మోడీ ఆవేదన వ్యక్తం చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని నరేంద్ర మోడీ వెల్లడించారు. సమాజ సాధికారతే లక్ష్యంగా తమ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలే గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయని చెప్పుకొచ్చారు. ఇక, మారుమూల గ్రామాల ప్రజలను దేశ అభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ సర్కార్ కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేసేందుకు సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరం. ఇక, కరోనా సమయంలో భారత్‌లోని మారుమూ ల గ్రామల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకున్నామని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఇక, డిజిటల్ టెక్నాలజీ సహాయంతో దేశంలోని అత్యుత్తమ వైద్యులు, ఆసుపత్రులను మారుమూ ల గ్రామాలకు అనుసంధానం చేశామని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. గ్రామాలలోని ప్రజలు ప్రస్తుతం టెలీమెడిసిన్ సౌకర్యా లను పొందుతున్నారని చెప్పుకొచ్చారు. అలాగే, పల్లెల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగు నీరు, మౌలిక వసతులు అందిస్తున్నాం.. పీఎం-కిసాన్ పథకం ద్వారా, రైతులకు కేంద్ర ప్రభుత్వం రూ.3 లక్షల కోట్ల ఆర్థిక సహాయం అందిస్తుంది.. అలాగే, తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల వల్ల గ్రామీణ భారతంలో పేదరికం దాదాపు 26 శాతం నుంచి 5 శాతానికి తగ్గిపోయిందని నరేంద్ర మోడీ వెల్లడించారు. సమాజంలో ఎన్ని మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య అంతరం పెరుగుతూనే ఉందని ప్రధాని ఆవేదన వ్యక్తంచేశారు. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు ప్రస్తుతం తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని ప్రధాని పేర్కొన్నారు. సమాజ సాధికారతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలు గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయన్నారు. మారుమూల గ్రామాల ప్రజలను దేశ అభివృద్ధి లో భాగం చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలి పారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయడానికి సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరమని పేర్కొన్నారు. కొవిడ్ సమయంలో భారత్ లోని మారుమూల ప్రాంతాల ప్రజలు ఆ మహమ్మారిని ఎలా ఎదుర్కొంటారని ప్రపంచ దేశాలు అనుమానం వ్యక్తంచేసినట్లు మోదీ పేర్కొన్నారు. కానీ తమ ప్రభుత్వం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటూ మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంద న్నారు. డిజిటల్ టెక్నాలజీ సహాయంతో దేశంలోని అత్యుత్త మ వైద్యులు, ఆసుపత్రులను గ్రామాలకు అనుసంధానించామని వెల్లడిం చారు. గ్రామాలలోనిప్రజలు ప్రస్తుతం టెలీమెడిసిన్ సౌకర్యాలను సైతం పొందుతున్నారన్నారు. పల్లెల్లోని

మొదటిపేజీ తరువాయి...

ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు, మౌలిక వసతులు అందిస్తున్నామని మోదీ పేర్కొన్నారు.తమ ప్రభుత్వం చేపడుతు న్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల మూలంగా గ్రామీణ భారతంలో పేదరికం దాదాపు 26శాతం నుంచి5 శాతానికి తగ్గిందని వెల్లడించారు.

# తెలుగు అంతరించే ప్రమాదం

మొదటిపేజీ తరువాయి...



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి4: మనకు తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి నెలకొందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలోనే విద్య ఉండాలని సూచించారు. హైదరాబాద్‌లో రెండో రోజు ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు జరిగాయి. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడారు. కేంద్ర తెచ్చిన కొత్త విద్యా విధానాన్ని రాష్ట్రాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో జరగాలని డిమాండ్ చేశారు. సినిమాల పేర్లు కూడా తెలుగులోనే ఉండాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలుగు సమాఖ్య మహాసభలకు హాజరైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని నిర్వహకులు సన్మానించారు. మాట్లాడటం, రాయడం ద్వారానే భాషను పరిరక్షించగలమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. పిల్లలతో రోజూ బాల సాహిత్యం చదివించాల్సిన అవసరం ఉందని చెప్పారు. డిజిటల్ విభాగంలో తెలుగు భాష క్రోఢీకరించి భావితరాలకు అందించాలన్నారు. డిజిటల్ రంగంలో మాతృ భాష అభివృద్ధి, సంరక్షణకు దోహదం చేయాలని పేర్కొన్నారు. 'వికీపీడియాలో తెలుగు వ్యాసాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. కథలు, వ్యాసాలు ఆడియో రూపంలో అందుబాటులో ఉన్నాయి. తెలుగు కనుమరుగు కాకముందే పరిరక్షించు కోవాలన్నారు. బోధనా భాషగా ప్రాచుర్యంలోకి తేవాలి. పాలన, అధికార వ్యవహారాలు తెలుగులో జరగాలి. కొత్త సాంకేతికత, కార్యక్రమాలను మాతృభాషలోనే చేపట్టాలి. వాడుక భాషలో 30 శాతమే తెలుగు ఉంది. 70 శాతం ఆంగ్ల పదాలే ఉన్నాయి. మనకు తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి కనినిస్తోందని అన్నారు. ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలో విద్య ఉండాలి. కేంద్రం తెచ్చిన కొత్త విధానాన్ని అమలు చేయాలి. ప్రాంతీయ భాష పరిరక్షణకు పెద్దల సహకారం కావాలి. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో ఉండాలి. కోర్టు తీర్పులు, సినిమాల పేర్లు తెలుగులో ఉండాలని కిషన్ రెడ్డి అన్నారు.

# నర్సరీలను సిద్ధం చేయాలి.

## -జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి యడవెల్లి శేఖర్ రెడ్డి

మిర్యాలగూడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 4: ఈ ఏడాది మొక్కలు నాటే కార్యక్రమానికి నర్సరీలను సిద్ధం చేయాలని నల్లగొండ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి యడవెల్లి శేఖర్ రెడ్డి కోరారు. శనివారం స్థానిక మండల పరిషత్ మీటింగ్ హాలులో జరిగిన మిర్యాలగూడ, నాగార్జునసాగర్ శాసనసభ నియోజకవర్గంలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సరీ ఏర్పాటు స్థల సేకరణ చేసి మట్టి, మొక్క విత్తనాలతో బ్యాగులు నింపాలని కోరారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో 46 నర్సరీలు ఏర్పాటు చేయాలని కోరారు. ఉపాధి హామీ పథకం పనులు వేగవంతం చేసేందుకు ప్రతి గ్రామపంచాయతీలో ఉపాధి పనులు చేయాలని, కనీసం 25 మంది కూలీలు పని చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఏడాదిలో చేయాల్సిన పనులు, పంట కాల్వల పనులు గుర్తించాలని, అంచనాలు సిద్ధం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో ఎంపిడీఓ ఎం. శేషగిరిశర్మ, సహాయ గ్రామీణాభివృద్ధి అధికారులు బాలకృష్ణ, నవీన్ కుమార్ లు పాల్గొన్నారు.

# మునుపటి ఛరిష్మా మళ్లీ వచ్చేనా

మొదటిపేజీ తరువాయి...

రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని పదేళ్ల తమ పాలనలో తీసుకున్న చర్యలను వివరిస్తూ, ప్రజల్లోకి వెళ్లేలా ప్రచార కార్యక్రమాలను బిఆర్‌ఎస్ సిద్ధం చేస్తోంది. ప్రజల్ని మళ్లీ ఉద్యమ స్థాయిలో సిద్ధం చేయాలని కేటిఆర్ పట్టుదలగా ఉన్నారు. జనాల సమస్యలను దృష్టిలో పెట్టుకుని వర్కింగ్ ప్రెసిడింట్, మాజీమంత్రులు కేటీయార్, హరీష్ రావులే అడపాదడపా జనంలోకి వెళుతున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని చూస్తుంటే బీఆర్‌ఎస్ అభ్యర్థులను జనాలు పట్టించుకుంటున్నట్లు లేదు. క్యాడర్ సహకారం లేకపోవడంతో నేతలు నిమిత్త మాత్రులుగా మగిలిపోతున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా విజయం సాధిస్తామన్న అంచనాలు తలకిందులు అయ్యాయి. దీంతో కారు క్యాడర్‌లో నిరూత్సాహం ఆవహించింది. దాన్ని పోగొట్టే ప్రయత్నంలో కేటిఆర్ పలు మిటింగ్‌లు పెట్టినా పెద్దగా ఫలితం రావడం లేదు. ఈ క్రమంలోనే స్థానిక ఎన్నికల తర్వాత రాష్ట్రంలో గందరగోళ రాజకీయాలు ఉంటాయని ఛోటామోటా నేతలు కార్యకర్తలకు సర్దిచెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలే సూచనలు ఉన్నట్లు చెపుతున్నారు. 104 మంది ఎమ్మెల్యేలు ఉంటేనే బీజేపీ తన ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేసిందని, 64 స్థానాలున్న కాంగ్రెస్ ను కూల్చడం పెద్ద కష్టం కాదని సూత్రీకరిస్తున్నారు. కేటీఆర్, హరీశ్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు లాంటి నేతలు కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని, రేవంత్ రెడ్డి బీజేపీలో చేరడం ఖాయమని ప్రచారం చేసారు. ఇదంతా చూస్తుంటే పార్టీ క్యాడర్ ను , లీడర్లను కాపాడుకోవడంతో పాటు కార్యకర్తలను కాపాడుకునే వ్యూహంతోనే బీఆర్‌ఎస్ నేతలు ఈ మైండ్ గేమ్ కు సిద్ధమయినట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో గెలవడానికి ఎలాంటి అస్త్రలనైనా ఉపయోగించేందుకు రాజకీయ పార్టీలు వెనుకాడవు. అయితే కాంగ్రెస్ పార్టీ కూలుతుందని బీజేపీ-బీఆర్‌ఎస్ నేతలు చెప్పడం రానున్న రోజుల్లో ఈ రెండు పార్టీల మైత్రికి ఇదేమైనా నాందియా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. బీజేపీకి ప్రధాన శత్రువు జాతీయ స్థాయిలో కాంగ్రెస్ మాత్రమే. బీఆర్‌ఎస్ జాతీయ పార్టీగా రిజిస్టర్ అయినా దాని ప్రభావం జాతీయ రాజకీయాల్లో ఏ మాత్రం లేదు. కాబట్టి దక్షిణాది రాష్ట్రాల్లో కాంగ్రెస్ కన్నా ప్రాంతీయ పార్టీలు ఉంటేనే బీజేపీకి లాభం. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు- మిత్రులు ఉండరన్న నానుడి బీజేపీ- బీఆర్‌ఎస్ కు వర్తిస్తుంది. అదే రీతిలో శత్రువు-శత్రువు మిత్రువు అన్న నానుడి కూడా ఈ రెండు పార్టీలకు వర్తిస్తుంది. ఎందుకంటే.. జాతీయ స్థాయిలో బీజేపీకి శత్రువు కాంగ్రెస్, రాష్ట్రస్థాయిలో బీఆర్‌ఎస్ కు శత్రువు కాంగ్రెస్. ఈ సూత్రం ప్రకారం... బీజేపీ- బీఆర్‌ఎస్ లు రానున్న రోజుల్లో కాంగ్రెస్‌ను గద్దె దింపే ప్రయత్నాలు చేసే అవకాశం లేకపోలేదు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను ఈ రెండు పార్టీలు చేర్చుకుంటాయా లేక, బీఆర్‌ఎస్,బీజేపీ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ చేర్చుకుని కౌంటర్ ఎటాక్ చేస్తుందా... అన్నది మాత్రం వేచిచూడాల్సిందే.

రామమందిరాన్ని నిర్మించిన తర్వాత.. కాశీ, మధురలోని మరో రెండు ఆలయాలను శాంతియుతంగా విముక్తి చేయాలని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర కోశాధికారి గోవింద్ దేవ్ గిరి మహారాజ్‌తో పాటు చాలా మంది హిందూ వాదులు అన్నారు. ఆ సందర్భంగానే గోవింద్ దేవ్ గిరి మాట్లాడుతూ.. కాశీ, మధుర దేవాలయాలను శాంతియుతంగా విముక్తి చేసిన వెంటనే, విదేశీ ఆక్రమణదారులు ధ్వంసం చేసిన దేవాలయాలను హిందూ సమాజం మరచిపోతుందని స్పష్టం చేశారు. దాదాపు 3 వేల 500 దేవాలయాలు విదేశీ దాడుల్లో నేలమట్టం అయ్యాయనీ.. అయినప్పటికీ, ఈ మూడు దేవాలయాలు శాంతియుతంగా కలిసిపోయిన తర్వాత, ఏ ఇతర దేవాలయాల వైపు చూడమని హామీ ఇచ్చారు. "మనం గతంలో కాదు, భవిష్యత్తులో జీవించాలి" అని కూడా గోవింద్ దేవ్ గిరి వెల్లడించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో గోవింద్ దేవ్ గిరి మహారాజ్ మాట్లాడుతూ.. నా దేశం మారిపోయిందని అన్నారు. "గతం అంతా మరచిపోతాం" అని కూడా అన్నారు. కాశీ, మధురలోని దేవాలయాలను హిందువులకు అప్పగించాలని కూడా ఆయన ముస్లిం సమాజాన్ని కోరారు. వారణాసిలోని జ్ఞాన్‌వాపి మసీదుకు సంబంధించిన సర్వే నివేదికలో.. పురాతన హిందూ దేవాలయ అవశేషాలపై మసీదు నిర్మించారని భారత పురావస్తు శాఖ రిపోర్ట్ ఇచ్చిన కొన్ని రోజుల తర్వాత ఆయన ఈ ప్రకటన చేశారు. అయితే, ఇటీవల లోక్‌సభ ఎన్నికల నుండీ దీనికి విరుద్ధంగా బిజెపి నేతల వ్యాఖ్యలు చేస్తున్నారు. ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యానాథ్ అయితే దాదాపు అన్ని వేదికలపై దేవాలయాల పున:స్థాపన నినాదాన్ని ఎత్తుకుంటున్నారు. ఇటీవలి మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికల సందర్భంలోనే ఇదే అంశాన్ని లేవనెత్తారు. ఈ క్రమంలోనే, ఉత్తర్ ప్రదేశ్‌లోని సంభల్‌లో షాహీ జామా మసీదు విషయంలో స్థానిక కోర్టు సర్వేకు అనుమతి ఇచ్చింది. అది అక్కడ మత వివాదానికి దారి తీసింది. ఈ తాజా వివాదం గురించి రాజ్యసభ ఎంపీ, సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడైన కపిల్ సిబల్ కూడా ఘాటుగా స్పందించారు. ఈ దేశం ఎటు వెళ్తుంది అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ విభజనను సృష్టించడానికి తీవ్రంగా ప్రయత్నాలు జరుగుతున్నాయనీ.. దేశాన్ని ఎటు తీసుకెళ్తున్నామో అర్థమవుతుందా అంటూ ప్రశ్నించారు. ఇలాంటి విభజన రాజకీయాలు ఎందుకు చేస్తున్నారని మండిపడ్డారు. నిజానికి, ఇలాంటి ప్రశ్నలు సామాన్యుల నుండీ మేథావుల వరకూ చాలా మంది మెదడును తొలిచేస్తున్న ప్రశ్నలే. అందులోనూ, అజ్మీర్ దర్గాను భారతదేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నుండీ ఇప్పటి ప్రధాని నరేంద్ర మోడీ వరకూ అందరూ గౌరవించే వారే. ఆ దర్గాకు దేశ ప్రధానమంత్రి హోదాలో మోడీ కూడా చాదర్‌ను పంపించారు. అలాంటి చారిత్రక ప్రాధాన్యత ఉన్న కట్టడం విషయంలో వివాదాన్ని సృష్టించడం, దాని నుండి రాజకీయ లబ్ధిని పొందడం అనేది ఆందోళన కలిగించే విషయం అన్నది చాలా మంది చెబుతున్న మాట. ఎవరి పేరుతో అయితే ఈ దర్గా ఉందో.. ఈ మొయినుద్దీన్ చిస్తీ 13వ శతాబ్దానికి చెందిన సూఫీ సన్యాసి, తత్వవేత్త. మొయినుద్దీన్ మరణించిన తర్వాత ఆయన్ను గొప్ప సాధువుగా అందరూ పరిగణించారు. ముయిన్ అల్-దీన్ దర్గాను 1236 మార్చిలో నిర్మించారు. ఇది తర్వాత శతాబ్దంలో అత్యంత గౌరవనీయమైన ప్రదేశంగా మారింది. అప్పటి నుండీ అన్ని సామాజిక వర్గాలు దీన్ని గౌరవిస్తూ వచ్చారు. ఈ సమాధిని ఈ యుగంలోని అత్యంత ముఖ్యమైన సున్నీ పాలకుల గౌరవంగా చూసుకున్నారు. మొఘల్ చక్రవర్తి అక్బర్ తన పాలనా కాలంలో పద్నాలుగు సార్లు ఈ దర్గాను సందర్శించినట్లు చరిత్ర చెబుతోంది. 1566లో తన హిందూ భార్య మరియం-ఉజ్-జమానీతో కలిసి, వారికి బిడ్డలు పుట్టాలనే ఆశతో.. చెప్పులు లేకుండా ఈ సమాధికి తీర్థయాత్ర చేసినట్లు తెలుస్తోంది. మధ్యయుగ కాలం నుండి ముస్లింలతో పాటు భారీగా హిందువులు కూడా ఈ స్థలాన్ని సందర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. బరోడా మహారాజు 1800 సంవత్సరంలో దర్గాపై కవచాన్ని నిర్మించారు. ప్రస్తుతం, మొయినుద్దీన్ చిస్తీ సమాధి భారత ఉపఖండంలోని సున్నీ ముస్లింలకు అత్యంత పవిత్రమైన సందర్శనా స్థలాలలో ఒకటి. భారత ఉపఖండం నలుమూలల నుండి వందల, వేల మంది ప్రజలు ఇక్కడకు వస్తుంటారు. 2019లో, హిందుస్థాన్ జింక్ లిమిటెడ్ స్వచ్ఛ భారత్ అభియాన్ కింద దర్గా కాంప్లెక్స్‌ను పునరుద్ధరించాలని నిర్ణయించింది. 2015లో, మొయినుద్దీన్ చిస్టీ 808వ ఉర్స్‌లో ముస్లిం మతపెద్దలతో జరిగిన కార్యక్రమంలో.. అజ్మీర్ షరీఫ్ దర్గాలో సమర్పించిన 'చాదర్'ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అందించారు. ఎంతో చరిత్ర ఉన్న ఈ దర్గా పలు వివాదాలకు కూడా కేంద్రంగా ఉంది. 1992 అజ్మీర్ రేప్ కేసు నుండీ.. 2007లో టిఫిన్ క్యారియర్ బాంబు ఘటన వరకూ ఈ ప్రదేశం పాపులర్ అయ్యింది. రంజాన్ మాసంలో ఉపవాస ప్రార్థనల తర్వాత జనాలు గుమ్మిగూడిన ప్రదేశంలో బాంబు పేలింది. ఈ పేలుడులో ఏడుగురు చనిపోగా, 17 మందికి తీవ్రగాయాలయ్యాయి. ప్రత్యేక న్యాయమూర్తి దినేష్ గుప్తా.. 149 మంది సాక్షుల వాంగ్మూలాలు, 451 పత్రాల ఆధారంగా దాదాపు 500 పేజీల తీర్పును సమర్పించారు. జాతీయ దర్యాప్తు సంస్థ ప్రత్యేక న్యాయస్థానం దీనికి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మాజీ ప్రచారక్‌లు కారణమని తేల్చింది. నేరస్థులకు జీవిత ఖైదు విధించారు. అలాగే, 5 జూలై 2022న, ముహమ్మద్‌కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలకు సస్పెండ్ అయిన భారతీయ జనతా పార్టీ ప్రతినిధి నూపుర్ శర్మ తల నరికేయాలని చెప్పిన దర్గా సంరక్షుడు సల్మాన్ చిస్తీని కూడా పోలీసులు అరెస్టు చేశారు. నిజానికి, హిందువులు దేవుడిగా పూజించే రాముడు ఎప్పుడూ తాను పరమాత్మనని ప్రకటించుకోలేదు. సాధారణ మనిషిగానే జీవించాడు, చెప్పుకున్నాడు. రావణుడిపై యుద్ధం కూడా అలాగే పలువురి సహకారంతో చేశాడు. ముఖ్యంగా, రాముడికి పదవీకాంక్ష లేదు. ఇంద్ర పదవిని కూడా నాకొద్దని తిరస్కరించిన వ్యక్తి. ఉత్తమ నాయకుడు ఎప్పుడూ ఏకపక్షంగా వ్యవహరించడనే సిద్ధాంతం చెప్పిన గొప్ప రాజు. ఏ దశలోనూ తాను ప్రతికార రాజకీయాలను ప్రోత్సహించలేదు. యుద్ధం యోధులతోనే.. సామాన్య ప్రజలు మనకు శత్రువులు కాదని స్పష్టం చేశాడు. రాముడికి ఉన్న ఆ విచక్షణా గుణమే.. నాయకులలో ఉత్తమ నాయకుడిగా, యోధులలో మహాయోధుడిగా, పాలకులలో అత్యుత్తమ పాలకుడిగా నిలిపింది. అదే రామ సార్వభౌముడికి పట్టాభిషేకం చేసింది. ఇప్పుడున్న రాజకీయ నాయకుల్లో కావలసింది సరిగ్గా ఇలాంటి నాయకత్వమే. అప్పుడే, ఇలాంటి విభజన రాజకీయాలకు ముగింపు వస్తుందనేది చాలా మంది అభిప్రాయం.



పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 4: కాకతీయ కాలువ నుండి పెద్దాపూర్ చెరువును నింపడం ద్వారా హుస్సేన్ మియా వాగు పరివాహక ప్రాంత పంట పొలాలకు సాగు నీరు అందించేందుకు చర్యలు తీసు కుంటున్నట్లు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తెలిపారు. శనివారం జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోని చెరువును ఎమ్మెల్యే విజయరమణ రావు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. కాకతీయ కాలువ రేవెల్లి క్రాస్ రెగ్యులేటర్ (సిఆర్) నుండి డి, 83 కెనాల్ ద్వారా పెద్దాపూర్ చెరువును నింపి, చెరువు మత్తడి ద్వారా నీటిని హుసేనిమియా వాగులోకి పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. తద్వారా హుసేనిమియా వాగు పరివాహక ప్రాంతంలోని రైతులకు మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ ఎస్ఈ, ఈఈ తదితరఅధికారులనుఎమ్మెల్యే ఫోన్ ద్వారా ఆదేశించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీనాయకులు పుల్లూరి వేణుగోపాల్ రావు, మార్కెట్ చైర్మన్ గండు సంజీవ్,బొజ్జ శ్రీనివాస్, కొమ్ము పోచలు, సిరికొండ కొమురయ్య, బండి స్వామి, జక్కుని శంకరయ్య, పెసర స్వామి, చెరుకు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## డయల్ చేసిన నంబరు తాత్కాలికంగా పనిచేయడం లేదు




కమాన్‌పూర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 4: మీరు డయల్ చేసిన నంబరు తాత్కాలికంగా పనిచేయడం లేదు అనే స్పీచ్ తప్ప ఆ ఫోన్ మాత్రం పనిచేయడం లేదు. విద్యుత్ పోతే వినియోగదారులు తెలుసుకునే దుకు వీలు లేకుండా పోయింది. ఈ పరిస్థితి కమాన్ పూర్ మండల కేంద్రంలోని అదనపు సహాయ ఇంజనీర్ ఆపరేషన్ కమాన్ పూర్ సబ్ స్టేషన్ లోని ఫోన్ పరిస్థితి ఇది. గతంలో ఉన్న అధికారులు ఒక ప్రైవేట్ నంబర్ తీసుకొని దాన్ని నెల నెల రీఛార్జ్ చేసేవారు. ప్రస్తుతం ఆ ఫోన్ నెంబర్ పనిచేయకపోవడంతో వినియోగదారులు ఎవరికి ఫోన్ చేయాలో అర్థంకాక తికమక పడుతున్నారు. గతంలో ఉన్న అధికారులు ప్రతినెల ఆ ప్రైవేట్ ఫోన్ కు రీఛార్జ్ చేసేవారు. ప్రభుత్వ పరంగా కూడా సబ్ స్టేషన్కు ఫోన్ లేకపోవడంతో వినోదాలు నాన తంటాలు పడాల్సి వస్తోంది. ఇప్పటికైనా నా అధికారులు జోక్యం చేసుకొని

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించండి..

**కసుబోజుల వెంకన్న..**

**సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ బల్మూరి...**



జమ్మికుంట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 4: శనివారం హైదరాబాద్ నారాయణగూడ లోని ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్ ను వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు. అలాగే ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ను వారి నిధుల నుండి జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డు లలో వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించాలని కోరారు. ఈ విషయమై ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్, సానుకూలంగా స్పందించి అభివృద్ధి పనులకు వారి యొక్క ఎమ్మెల్సీ నిధుల నుండి మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ను కలిసిన వారిలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎండీ. సలీం, జిల్లా ఓబీసీ సెల్ మాజీ కార్యదర్శి ఎగ్గని శ్రీనివాస్, రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ సెల్ జాయింట్ కో ఆర్డినేటర్ చిన్నింటి నాగేంద్ర లు ఉన్నారు..

తిరిగి తీసుకురావడానికి నాసా నిరంతర ప్రయత్నాలు చేస్తోంది. ఫిబ్రవరి-మార్చి నాటికి వారు తిరిగి వచ్చే అవకాశం ఉంది. అంతరిక్షం నుంచి తిరిగి వచ్చిన తర్వాత సునీతా విలియమ్స్, ఆమె భాగస్వామి బచ్ విల్మోర్ శరీరకంగా ఫిట్‌గా తయారవుతారు.. కాకపోతే ఎన్ని రోజులు పడుతుందనేది మాత్రం పెద్ద ప్రశ్న. ఎందుకంటే అంతరిక్షం నుంచి తిరిగొచ్చే వ్యోమగాముల్లో శరీరకంగా, మానసికంగా అనేక మార్పులు సంభవిస్తాయి. నెలల తరబడి వైద్యుల పర్యవేక్షణలో ఉంచుతున్నారు.2022 సంవత్సరం ప్రారంభంలో ఫ్రాంటియర్ న్యూరల్ సర్క్యూట్‌లలో ఒక అధ్యయనం ప్రచురించబడింది. దీని టాపిక్ బ్రెయిన్స్ ఇన్ స్పేస్-ఎఫెక్ట్ ఆఫ్ స్పేస్ లైట్ ఆన్ హ్యూమన్ బ్రెయిన్‌లో పేర్కొన్నారు. 6 నెలలకు పైగా అంతరిక్షంలో గడిపి తిరిగి వచ్చిన 12 మంది వ్యోమగాములపై ఈ అధ్యయనం జరిగింది. ఈ అధ్యయనంలో అంతరిక్షం నుంచి తిరిగొచ్చే వ్యోమగాముల మెదడుపై ఎలాంటి ప్రభావం చూపుతుందనే దానిపై పరిశోధనలు జరిగాయి. అంతరిక్షంలో రేడియేషన్‌ను నివారించడానికి, మెదడు భిన్నంగా పనిచేయడం ప్రారంభిస్తుందని పేర్కొంది. చాలా కాలం గడిపిన తర్వాత తిరిగి వచ్చే వ్యోమగాములు



మాట్లాడటం, నడవడం, ప్రజలను కలవడంలో కూడా సమస్యలను ఎదుర్కొంటారని అధ్యయనంలో చెప్పబడింది. వారి కళ్లు కూడా బలహీనమవుతాయి. అంతరిక్ష యాత్ర నుండి తిరిగి వచ్చిన అమెరికన్ వ్యోమగామి డొనాల్డ్ పెటిట్, అతను తన కళ్లు మూసుకున్న వెంటనే దేవకన్యలు, గ్రహాంతరవాసులను చూస్తానని చెప్పాడు. చాలా మంది వ్యోమగాములు ఇలాంటి ఫిర్యాదులు చేశారు. వ్యోమగామి అంతరిక్షంలో ఉన్నప్పుడు, గురుత్వాకర్షణ అదృశ్యమవుతుంది, దీని కారణంగా శరీరం మొత్తం బరువు కూడా తగ్గిపోతున్న అనుభవాన్ని పొందుతారు. వారి మెదడు శరీరాన్ని నియంత్రించడానికి వివిధ మార్గాల్లో పనిచేస్తుంది. గురుత్వాకర్షణ శక్తికి దూరంగా ఉన్నప్పుడు మనిషి ఎముకల బరువు చాలా వేగంగా క్షీణముఖం పడుతుందని అంతరిక్ష సంస్థ నాసా తెలిపింది. వ్యోమగాముల కూడా అంతరిక్ష రక్తహీనతకు గురవుతారు. అంతరిక్షం నుంచి తిరిగి వచ్చిన 14 మంది వ్యోమగాముల శరీరంలోని 54 శాతం ఎర్ర రక్తకణాలు నాశనమయ్యాయని ఒక అధ్యయనంలో తేలింది.

# సింగరేణి ఉచిత వైద్య శిబిరం



భద్రాద్రి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 4: సింగరేణి సేవ సమితి సింగరేణి వైద్య, ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో మణుగూరు మండల పరిధిలోని బుగ్గ ఆదివాసీ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రాంగణం నందు తేదీ:04.01.2025న శనివారం నాడు సింగరేణి ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడినది. సింగరేణి యాజమాన్యం తమ వంతు సామాజిక బాధ్యతగా బొగ్గు గనుల పరిసర ప్రాంతాల గ్రామస్తులకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న క్రమంలో మారుమూల ప్రాంతంలో ఆదివాసీలు నివసించే బుగ్గ కుగ్రామం నందు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో స్త్రీ, పురుషులు, వృద్ధులు, ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో విచ్చేయగా సింగరేణి ఏరియా ఆసుపత్రి వైద్యులు ఇన్నయ్య గ్రామస్తులను పరీక్షించి మొత్తం 73 మంది వైద్య సేవలు అందించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో సాధారణ వ్యాధులకు ఉచితంగా మందులు ఇవ్వడంతో పాటు బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులను పరీక్షించి వారికి కూడా వ్యాధి నియంత్రణ మందులు ఇవ్వడంతో పాటు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకత పై గ్రామస్తులకు అవగాహన కల్పించడం జరిగిందని అధికార ప్రతినిధి %ఆ% డిజిఎం(పర్సనల్) ఎస్. రమేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ యూ. భవాని, ఆసుపత్రి సిబ్బంది నాగమణి, రవి, బుగ్గ ఆశ వర్కర్ మీనా, పాఠశాల ఉపాధ్యాయులు ఈ. రాంబాబు(బుగ్గ), ఏ. భద్రయ్య(ఖమ్మం తొగు), సేవ సమితి కో ఆర్డినేటర్ మరేశ్వర రావు,ఎండి యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో మంథని జెకెఏ షోటోఖాన్ కరాటే క్రీడాకారుడు

మంథని, యదార్థవాది ప్రతినిధి, జనవరి 4: డిసెంబర్ 31 నుండి జనవరి 1,2,3 తేదీలలో హైదరాబాద్ లోని కోట్ల విజయం భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో సి.ఎం. కప్ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో మంథని జె కె ఏ షోటోకాన్ కరాటే ఇన్స్ట్రక్టర్ కోండ్ర నాగరాజు ఆధ్వర్యంలో మన మంథని ప్రాంతానికి చెందిన పెడపాటి బాబీ వర్మ సిల్వర్ మెడల్ , దుల్ గప్ దేవాన్ష్ బ్రాంజ్ మెడల్ సాధించి రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో అత్యధిక ప్రతిభను కనబరిచారు. సీనియర్స్ విభాగంలో -60 కె జి లో సిల్వర్ మెడల్ గెలుపొందారు. సీ ఎం కప్ లో గెలుపొందిన క్రీడాకారులకు తెలంగాణ ప్రభుత్వం నగదు బహుమతి గా 15వేల రూపాయలను



ప్రకటించింది. గెలుపొందిన బాబీ వర్మ ని జె కె ఏ సౌత్ జోన్ ఇంచార్జి రాపోలు సుదర్శన్, ఇండియా కోచ్ కీర్తన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూకల బానయ్య, కియో రాష్ట్ర ట్రెజరర్ మల్యాల రామస్వామి,పెద్దపల్లి జిల్లా ఏస్. జి. ఫ్ సెక్రెటరీ కొమురోజు శ్రీనివాస్, శంకర్ గౌడ్ , పెద్దపల్లి జిల్లా కరాటే మాస్టర్స్ అభినందించారు.

## మత్స్యకారుల సమస్యలను పరిష్కరించండి

**-ఫిషరీస్ రాష్ట్ర చైర్మన్ మెట్టు సాయికుమార్ ను కోరిన జిల్లా డైరెక్టర్ క్రాంతి**



మంథని, యదార్థవాది ప్రతినిధి, జనవరి 4: ఫిషరీస్ రాష్ట్ర చైర్మన్ మెట్టు సాయికుమార్ ను మంథని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ పోతరవేని క్రాంతి కుమార్,మంథని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ గుండా సాగర్ లు శనివారం హైదరాబాద్ లోని రాష్ట్ర మత్స్యపారిశ్రామిక సహకార సంఘం కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిశారు. మత్స్యకారులకు సంబంధించిన పలు సమస్యలపై చర్చించి త్వరగా సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ మత్స్యకారులను మత్స్యకార రైతులుగా గుర్తించాలన్నారు. ఈ సంవత్సరం నుండి ఆయన మత్స్యకార్మికుల కు నాణ్యమైన పెద్దసైజు చేపపిల్లను పంపిణీ జరిగేలా చూడాలన్నారు. మత్స్యశాఖ ప్రభుత్వ పథకాలు ప్రవేశ పెట్టి మత్స్యకారులకు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

## మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలతో బోరు ఏర్పాటు



కమాన్‌పూర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 4: రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు రామగిరి మండలం నాగేపల్లి వాటర్ ట్యాంక్ వద్ద బోరు శనివారం వేయడం జరిగింది. గ్రామ అవసరాల దృష్ట్యా మంత్రి ని బోర్ కావాలి అని అడిగితే వెంటనే శ్రీధర్ బాబు స్పందించి బోర్ అమలు చేయడం జరిగింది..ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎల్ల రామ్మూర్తి,తీగల సమ్మయ్య,ఎరుకలబాబురావు, వేగోలపు శ్రీనివాస్ తీగలసదయ్య ,సట్టరాజుకుమార్ ,పొన్నం తిరుపతి,వేగోలపు బాపు,వేగోలపురాయ మల్లు,పుప్పాలసంపత్ , చింత%శి% మహేందర్ ,పొన్నంరవి ,జెన్నరాజశేఖర్, ఎరుకల మొగిలి,తొట్ల సదానందం,నిమ్మల చంటి,భద్రయ్య పాల్గొన్నారు...



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 4: ఉప్పల్ పట్టణంలో అర్థాంతరంగా నిలిచిపోయిన ఎలివేటెడ్ కారిడార్ (ఫ్లైఓవ ర్ (బ్రిడ్జి) నిర్మాణ పనులను తిరిగి ఎప్పుడు ప్రారంభిస్తారోనని ప్రజలు వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నా రు. కారిడార్ నిర్మాణ పనులపై నిర్లక్ష్యం ఎవరిదో ఏ మో కానీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం వాహనాదారులకు ట్రాఫిక్ తిప్పలు తప్పడం లేదని వాపోతున్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తు న్న ట్రాఫిక్ సమస్య నుంచి విముక్తి కల్పించేందుకు ప్రధాన రహదారి విస్తరణతో పాటు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రత్యేక నిధులు కేటాయించింది. ఇట్టి ని ర్మాణ పనులకు కేంద్ర మంత్రి నితిన్ గట్కరి రాష్ట్ర మంత్రులతో కలిసి భూమి పూజ చేసిన విషయం తె లిసిందే. ఉ ప్పల్ రింగ్ రోడ్డు నుంచి మేడిపల్లిలోని సి పిఆర్ఐ వరకు 6.5 కిలోమీటర్ల వరకు చేపట్టాల్సిన కారిడార్ నిర్మాణ పనుల ప్రారంభించారు. కొంతకా లం చకచకా పనులు ముందుకు సాగాయి. పిల్లర్స్ పూర్తి చేసి కొంత భాగం కొద్ది దూరం వరకు మా త్రమే స్లాబుల్ కూడా వేశారు. ఇంతలోనే ఏమైందో ఏమో కానీ మధ్యలోనే అర్థాంతరంగా ఇట్టి పనులు నిలిచిపోయాయి. నిర్ణీత గడువులో పూర్తి కావలసిన కారిడార్ నిర్మాణ పనులు ఏళ్లు గడుస్తున్నా ముం దుకు సాగడం లేదు. దీంతో ట్రాఫిక్ సమస్య మరిం త తీవ్రమైందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నా రు. ఉ ప్పల్ రింగ్ రోడ్డు నుంచి నల్లచెరువు వరకు మ ధ్యలో తరచూ వాటర్ లేక డ్రైనేజీ పైప్లైన్ పనులు జ రుగుతుండడం, పగులుతుండడం వల్ల ట్రాఫిక్ సుడిగుండములో వాహనాదారులు ఇరుక్కొని తీవ్ర ఇ బ్బందులకు గురవుతున్నారు. జాతీయ రహదారు లు, జిహెచ్ఎంసి అధికారులు మౌనంగా ఉండడం తో ట్రాఫిక్ అర్థాంతరంగా నిలిచిపోయిన ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులను నెల రోజుల్లోగా తి రిగి ప్రారంభించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ క్రమములో సమస్యను స్వయంగా తెలుసుకోవడానికి ఉ ప్పల్‌లో పర్యటించారు. ఈ విషయంలో అసెంబ్లీలో కూడా చర్చ జరిగింది. అయినా ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం పనుల విషయములో జాప్యం జరుగుతోంది. అతిపెద్ద రైల్వే జంక్షన్ ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. డిసెంబర్ 28వ తేదీన ప్రారంభించాల్సి ఉండగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆకస్మిక మరణం పట్ల రైల్వే జంక్షన్ ప్రారంభోత్సవం వాయిదా పడింది. త్వరలో ప్రారంభోత్సవం కాను న్న నేపథ్యంలో అప్రోచ్ రోడ్లు ఎంతో అవసరం. ఉ ప్పల్ ప్రధాన రహదారితో పాటు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. వరంగల్ జాతీయ రహదారిలోని చెంగిచర్ల చౌరస్తా నుంచి ఇండియన్ గ్యాస్ చౌరస్తా మీదుగా మల్లాపూ ర్ ఎలిఫెంట్ బ్రిడ్జి వరకు రహదారి విస్తరణతో పాటు మరమ్మత్తులు పూర్తి చేయాల్సిన అవసరం ఉందని ప లువురు అభిప్రాయపడుతున్నారు. రైల్వే జంక్షన్ ప్రారంభమైతే మరింత రద్దీ పెరిగే అవకాశం ఉం దని, ప్రజా ప్రతినిధులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించేలా కృషి చేయాలని ప్రజ లు కోరుతున్నారు. రహదారి విస్తరణ పనులతో పా టు మరమ్మత్తులను సైతం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రాంతాలకు వెళ్లి చదువుకునే దుస్థితి దాపురించిందని అన్నారు. జిల్లాలోని అన్ని మండలాలలో మోడల్ స్కూల్ ఉన్నప్పటికీ దేవనకొండలో ఇప్పటివరకు మోడల్ స్కూల్ ను ఏర్పాటు చేయలేదన్నారు. మోడల్ స్కూల్ ఏర్పాటు చేస్తే మెరుగైన విద్య ఇక్కడ ప్రాంత పేద విద్యార్థులకు అందుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో బాలిక విద్య ప్రోత్సహించడంలో భాగంగా బీసీ బాలికల వసతిగృహాన్ని ఏర్పాటు చేసి బాలిక విద్యకు పెద్దపీట వేయాలన్నారు. గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్య వైఖరి కారణంగా దేవనకొండ మండలం విద్యాభివృద్ధిలో చాలా వెనుకబాటుకు గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారము లో ఉన్న కూటమి ప్రభుత్వం దేవనకొండ మండల విద్యారంగ అభివృద్ధి పట్ల ప్రత్యేక చొరవ తీసుకొని మండలంలో డిఎన్టి హాస్టల్ పునఃప్రారంభించడానికి తగు చర్యలు తీసుకోవాలని, అలాగే మండలంలో మోడల్ స్కూల్ ఏర్పాటు చేయాలని, బీసీ బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని, అంతేకాకుండా యువకులు, విద్యార్థులు, వయోజన వృద్ధులు వారి అవసరార్థం క్రీడా ప్రాంగణనీ కోసం స్థలం కేటాయించాలని వారు ఎంపీని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు సురేంద్ర, రవితేజ, రవీంద్ర, భరత్, తేజ, నాగరాజు, వీరేంద్ర, సుధాకర్, రఫీ, శంకర్, రామంజి తదితరులు పాల్గొన్నారు.

# గంగుల కోట బద్దలు కొట్టాల్సిందే..



కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 4: కరీంనగర్ ప్రాంతంలో రాజకీయ చైతన్యం ఎక్కువ. ఇక్కడ ప్రతిసారి రాజకీయాలు హాట్‌హాట్‌గా ఉంటాయి. ప్రస్తుతం ఎలాంటి ఎన్నికలు లేకున్నా అక్కడ రాజకీయాలు హాట్‌హాట్‌గా మారిపోయాయి. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పాగా వేసేందుకు మంత్రి పొన్నం, మాజీ మంత్రి గంగుల తమ వ్యూహాలకు పదును పెడుతున్నారు. ముఖ్యంగా ఈ ఇద్దరు నేతలు కరీంనగర్ ఎన్నికల్లో గతంలో ముఖాముఖి తలపడ్డారు. ఇప్పుడు కరీంనగర్ సిటీ కాంగ్రెస్‌కి మంత్రి పొన్నం ప్రభాకర్ పెద్దదిక్కుగా ఉంటే.. బీఆర్ఎస్‌లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చక్రం తిప్పుతున్నారు. 2023 ఎన్నికలలో కొన్ని సమీకరణాల కారణంగా కరీంనగర్ నుంచి కాకుండా హుస్నాబాద్ నుంచి పోటీ చేసి విజ యం సాధించారు పొన్నం. దానిపై గంగుల కమలాకర్ తనకి భయపడే పొన్నం వేరే ప్రాంతంలో పోటీ చేశారని పలు సందర్భాల్లో విమర్శలు గుప్పించారు. అంతేకాకుండా ఇటీవల అసెంబ్లీ లో కూడా పొన్నం ప్రభాకర్ పై పరోక్షంగా విమర్శలు చేసారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కూడ అసెంబ్లీ లో ధీటుగా కౌంటర్ ఇచ్చారు. ఈ విమర్శలు, ప్రతి విమర్శలు అసెంబ్లీకి పరిమితం కాకుండా కరీంనగర్ చుట్టూ కూడా తిరుగుతున్నాయి. రానున్న మున్సిపాల్ కార్పొరేషన్ ఎన్నికలు వీరిద్దరికి కీలకంగా మారాయి. కరీంనగర్‌లో బీఆర్ఎస్ కంచుకోటను బద్దలు కొడతానని గతంలోనే పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. గత రెండు ఎన్నికలలో కరీంనగర్ కార్పొరేషన్‌లో బీఆర్ఎస్ హవానే కొనసాగింది. ఆ రెండు ఎన్నికల లో కాంగ్రెస్ గట్టి పోటీ కూడా ఇవ్వలేక పోయింది. కరీంనగర్‌ను వరుసగా నాలుగోసారి ఎమ్మెల్యేగా గెలిచిన గంగుల కమలాకర్ కార్పొరేషన్‌లో కూడా తన పట్టు నిలుపుకుంటూనే వచ్చారు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉండడం, పొన్నం మంత్రిగా వ్యవహరిస్తుండడంతో పట్టు సాధించేందుకు ఇదే సరియైన సమ యం అని కాంగ్రెస్ భావిస్తుంది. పలువురు బీఆర్ఎస్ కార్పొరేటర్లు కూడా ఇప్పటికే కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. మరోవైపు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్లో మూడవ సారి కూడా గులాబీ జెండా ఎగురవేసేందుకు గంగుల కమలాకర్ వ్యూహాలకు పదును పెడుతూ కార్పొరేటర్లు చేజారి పోకుండా జాగ్రత్తలు తీసుకుంటు న్నారు. గతంలో చేసిన స్మార్ట్ సిటి పనులు ఇతర కార్యక్రమాలు తమని గట్టెక్కిస్తాయని గంగుల ధీమాగా కనిపిస్తున్నారు . ఎన్నికలకి ఇంకా సమయం ఉన్నప్పటికి ఇద్దరు నేతలూ ఏ చిన్న అవకాశాన్ని వదిలిపెట్టకుండా జాగ్రత్తలు పడుతున్నారు. పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్‌కి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికి కరీంనగర్‌పై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. కరీంనగర్‌లో ఏ చిన్నపాటి కార్యక్రమం జరిగినా పాల్గొంటున్నారు. గతంలో బీఆర్ఎస్ హయంలో జరిగిన అభివృద్ధి పనుల్లో అవినీతి జరిగిందని ఆరోపణలు గుప్పిస్తున్నారు. స్మార్ట్ సిటీ పనులలో కూడా అక్రమాలు జరిగాయని ఇప్పటికే విచారణకి ఆదేశించారు. మొత్తానికి ఈ ఇద్దరూ నేతలు కూడా ఏ అవకాశం వచ్చిన పరస్పర విమర్శలతో రాజకీయాన్ని వేడెక్కిస్తున్నారు. చేరికలపై దృష్టి పెడుతున్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను ఇప్పటి నుంచే సవాల్‌గా తీసుకుని పార్టీ బలోపేతంపై స్పెషల్ ఫోకస్ పెడుతుండటంతో రెండు పార్టీల శ్రేణుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది.

# కేటీఆర్ అరెస్ట్ తప్పదా...

మొదటిపేజీ తరువాయి...

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 04, ఫార్ములా ఈ రేస్ కేసు దర్యా ప్తును ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వేగవంతం చేసింది. ఈ నేపథ్యంలో ఫార్ములా ఈ రేస్ కేసులో ప్రమేయం ఉన్న వారి దర్యాప్తు ఒక్కొక్కటిగా జరగనుంది. ఈ నేపథ్యంలో హెచ్ఎండీఏ మాజీ చీఫ్ బీఎల్ఎన్ రెడ్డి త్వరలోనే ఈడీ ముందు హాజరు కాబోతున్నారు. సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ ఈడీ ముందు హాజరు అయ్యారు. అలాగే ఈ నెల 7న ఈడీ అధికారులు కేటీఆర్‌ను ప్రశ్నించనున్నారు. ఈ విషయంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఇప్పటికే నోటీసులు జారీ చేశారు. పెమా చట్టాన్ని ఉల్లంఘించి హెచ్ఎండీఏ నిధులను విదేశీ కంపెనీకి బదిలీ చేసినట్లు ఈడీ ఆధారాలు సేకరించినట్లు సమాచారం. ఈ కేసులో ఆయన తాత్కాలిక బెయిల్ కోసం ఇప్పటికే హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. అలాగే ఫార్ములా-ఇ రేస్ వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై విచారణను హైకోర్టు ముగించింది. తీర్పు వెలువడే వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయకూడదని ఆదేశిస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను పొడిగించింది. ఈ క్రమంలో కేటీఆర్ కు ఏసీబీ నోటీసు జారీ చేసింది. ఈ నెల 6న విచారణకు హాజరు కావాలని నోటీసులలో పేర్కొన్నారు. కేటీఆర్ తో పాటు, ఈ కేసులో అధికారులకు కూడా నోటీసులు జారీ చేసింది. అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిలకు కూడా నోటీసులు జారీ చేసింది. 7న విచారణకు హాజరు కావాలని వారిని ఆదేశించారు. ఈ కేసులో ఏసీబీ నమోదు చేసిన పిటిషన్‌ను కొట్టివేయాలని కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌ను ఫార్ములా ఇప్పటికే రిజర్వ్ చేసిన విషయం తెలిసిందే. మరోవైపు ఇదే కేసులో ఈడీ ఈ నెల 7న విచారణకు హాజరు కావాలని కేటీఆర్ కు సమన్లను పంపింది. దీంతో ఈ నెల 6న ఏసీబీ విచారణకు హాజరు కానున్న కేటీఆర్.. ఆ తర్వాత రోజే ఈడీ విచారణకు హాజరు కావాల్సి ఉంది. దీంతో కేటీఆర్ ఏసీబీ, ఈడీ విచారణలకు హాజరవుతారా లేక కోర్టును ఆశ్రయిస్తారా అనేది తెలియాల్సి ఉంది. ఈ కేసులో ఏసీబీ సేకరించిన ఆధారాలను తీసుకుని ఈడీ విచారణ జరపాల్సి ఉ ంది. దీంతో ఏసీబీ విచారణ తర్వాత అవే ఆధారాలతో ఈడీ కేటీఆర్ ను ప్రశ్నించే అవకాశాలు ఉన్నాయి. విచారణలో వాస్తవాలు వెల్లడి అయితే కేటీఆర్ ను అరెస్ట్ చేసే అవకాశం ఉ ందని కొందరు విశ్లేషిస్తున్నారు. అసలు కేటీఆర్ అరెస్ట్ గత కొంత కాలంగా తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే ఈ కేసులో ఆయనపై అనేక ఆరోపణలు నమోదుకాగా, గవర్నర్ నుంచి విచారణకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. దీంతో కేసు మరింత వేడెక్కింది. కేసీఆర్ ఈ వ్యవహారంపై ఇంకా ఎలాంటి ప్రకటన చేయకపోయినా పార్టీలోని నేతలు మాత్రం ఈ పరిస్థితి ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొనేందుకు రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. కేటీఆర్ అరెస్ట్ జరిగితే పార్టీకి ఎదురయ్యే ప్రతికూల పరిస్థితులను నియంత్రించేందుకు ప్రత్యామ్నాయ కార్యాచరణలపై బీఆర్ఎస్ హైకమాండ్ చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. కేటీఆర్ స్థానాన్ని దక్కించుకునే అవకాశం ఎవరికుంటుంది అన్న ప్రశ్న పార్టీ వర్గాల్లో విస్తృతంగా వినిపిస్తుంది. కవిత రీఎంట్రీ పై పార్టీలోనూ, రాష్ట్ర రాజకీయవర్గాల్లోనూ చర్చ జరుగుతోంది. న్యాయపరమైన చిక్కుల మధ్య కేటీఆర్ రాజకీయ భవిష్యత్తుపై అనిశ్చితి నెలకొనే అవకాశం ఉంది. ఇదే టైంలో పార్టీలో కవిత పాత్ర కీలకంగా మారే ఛాన్స్ ఉంది. కవిత రీఎంట్రీ పార్టీ బలోపేతంతో పాటు పునర్నిర్మాణ ప్రయత్నాలకు తోడ్పాటుగా ఉంటుందని కొందరు విశ్లేషిస్తున్నారు. హరీశ్ రావు కూడా అసెంబ్లీలో ప్రభుత్వం చేస్తున్న దాడులను సమర్థవంతంగా ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం కేటీఆర్‌కు ఎదురవుతున్న పరిస్థితులు బీఆర్ఎస్ పార్టీకి కొత్త సవాళ్లను విసురుతున్నాయి. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీసుకోబోయే నిర్ణయాలు పార్టీ భవిష్యత్తుకు దిశా నిర్దేశం చేయనున్నాయి. ఈ సంక్షోభాన్ని గులాబీ పార్టీ ఎలా ఎదుర్కుంటుందో చూడాలి. ఎంతటి వారైనా ఊచలు లెక్కపెట్టాల్సిందేనని.. గవర్నర్ పర్మిషన్ ఇవ్వగానే కేటీఆర్ మీద చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. నేడు ఏసీబీ నోటీసులు ఇచ్చి విచారణకు కేటీఆర్ రావాలని ఆదేశాలు జారీ చేసింది. ఇప్పుడు కనుక కేటీఆర్ ను అరెస్ట్ చేస్తే రేవంత్ రెడ్డి అనుకున్నది నిజం చేసినట్లే అవుతుందని కొందరు అంటున్నారు. కేటీఆర్ గనుక అరెస్ట్ అయితే దూకుడుగా ప్రభుత్వాన్ని ఎదిరిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి గట్టి దెబ్బ తగిలినట్లే. రేవంత్ కు దాదాపు ఎదురుండదనే చెప్పుకోవాలి.

# హైడ్రా మరో కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి...

హైడ్రా పీఎస్ ఏర్పాటుపై రేపు (ఆదివారం) అధికారికంగా ఉ త్తర్వులు వెలువడే అవకాశం ఉంది. గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదులను 10 రోజుల్లోపు పరిష్కరించేలా నిర్ణయం తీసుకున్నారు. చెరువులు, కుంటలు, నాలాల ఆక్రమణల ఫిర్యాదులపై హైడ్రా స్పెషల్ ఫోకస్ పెట్టింది. న్యాయ వివాదాలు లేకుండా పకడ్బందీగా ఫిర్యాదులను పరిష్కరించాలని హైడ్రా నిర్ణయించింది. హైడ్రా మరో ముందడుగు వేసింది. ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించేందుకు హైడ్ర గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేసింది. ఇకపై హైడ్రా గ్రీవెన్స్ ప్రతీ సోమవారం ఉండనున్నట్లు సమాచారం. దీంతో పాటు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న హైడ్రా పోలీస్‌స్టేషన్ కూడా సంక్రాంతికి ప్రారంభంకానుంది. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఇకపై హైడ్రాకు సంబంధించిన కార్యకలాపాలు పూర్తిగా కూడా హైడ్రా పోలీస్‌స్టేషన్ ద్వారా నిర్వహించేందుకు వీలుగా హైడ్రా కమిషన్ రంగనాథ్ నిర్ణయం తీసుకున్నారు. సంక్రాంతి నుంచి హైడ్రా పోలీస్‌స్టేషన్ ద్వారా సేవలను అందుబాటులో ఉంచనున్నాయి. ఈ నేపథ్యంలో హైడ్రా గ్రీవెన్స్‌కు సంబంధించి ఫిర్యాదులను స్వీకరించేందుకు అన్ని శాఖల అధికారులు గ్రీవెన్స్‌లో పాల్గొననున్నారు. బుద్ధభవన్‌లో జరుగనున్న ఈ గ్రీవెన్స్‌లో ముఖ్యంగా నాలాలు, చెరువులు, ఇతర ఆక్రమణలపై వచ్చిన ఫిర్యాదులు ఏవి వచ్చినా సరే న్యాయపరంగా ఇబ్బందులు కాకుంగా వారం నుంచి పది రోజుల్లోపు ఫిర్యాదుదారులు ఇచ్చిన కంప్లైంట్‌లను క్లియర్ చేసే విధంగా హైడ్రా ఓ ప్రణాళికను రూపొందించినట్లు తెలుస్తోంది. గత నెలలోనే హైడ్రా గ్రీవెన్స్ ప్రారంభంకావాల్సి ఉంది. కొంత ఆలస్యమైనప్పటికీ కూడా హైడ్రా గ్రీవెన్స్‌తో పాటు హైడ్రా పోలీస్‌స్టేషన్ అందుబాటులోకి రానుంది. డీఎస్పీ స్థాయి అధికారి,

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

నల్లగొండ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 4: నల్లగొండ జిల్లా తిప్పర్తి మండల కేంద్రంలో శనివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే చనిపోయారు. మిర్యాలగూడెం మండలం దిలావర్‌పూర్ గ్రామానికి చెందిన గందం శ్రీనివాస్ (33) నల్గొండ నుంచి మిర్యాలగూడ వైపు వెళ్తుండగా, అదే వైపు నుంచి వస్తున్న కారు మిర్యాలగూడ వైపు అతివేగంగా వెళతూ వెనుక నుంచి బైక్‌ను ఢీ కొట్టింది. అనంతరం కారు రోడ్డు పక్కన ఉన్న ఒక చెట్టును ఢీ కొట్టి ఆగిపోయింది. కారు నుజ్జునుజ్జు కాగా ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న శ్రీనివాస్ కొద్ది దూరంలో ఎగిరిపడి చనిపోయారు. కారులో ఉన్న మరో మహిళ సైతం కారులో నుంచి ఎగిరి పక్కనే ఉన్న పొలాల్లో పడి స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోయారు. కారులోని మరో ఇద్దరికి సీరియస్‌గా ఉండటంతో, చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

# సత్వర సేవలు అందించాలి

### తహసిల్దార్ కార్యాలయం ప్రారంభించిన సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్



మిర్యాలగూడ, యదార్ధవాది. జనవరి 4 : మిర్యాలగూడ తహసీల్దార్ కార్యాలయ అదనపు భవనాన్ని శనివారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెం పాటి, తహసీల్దార్ ఎన్.హరిబాబు తో కలిసి ప్రారంభించారు. నూతన అదనపు కార్యాలయ భవనంలో సబ్ కలెక్టర్ తాసిల్దార్ సిబ్బంది ప్రత్యేక పూజలు చేశారు. భవన నిర్మాణ దాత స్వర్గీయ గుడుగంట్ల వెంకటయ్య పేరుమీద వారి కుమారులు గణేష్, సుబ్రహ్మణ్యం, అల్లుడు రఘు సహకారంతో నిర్మించారు.. ప్రస్తుత పాత భవనం విశాలంగా లేక పోవడంతో ఛాంబర్, సమావేశం హాలు, కంప్యూటర్ రూం, జాయింట్ సబ్ రిజిస్ట్రార్ గదులు ఇరుకుగా ఉండేవి. అతను భవనం నిర్మించడంతో విశాలమైన గదులు మీటింగ్ హాలు మెరుగైన సౌకర్యాలు కలిగినాయి. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాట్లాడుతూ త్వరితగతిన సత్వర సేవలను అందించాలని కోరారు. భవన నిర్మాణానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తహసిల్దార్ హరిబాబు తెలిపారు. ఈ సందర్భంగా దాతల కుటుంబ సభ్యులకు రైస్ మిల్లర్స్ ప్రతినిధులను సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తహసిల్దార్ హరిబాబులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీఏవో శ్రీనివాస్ శర్మ, దామరచర్ల అడవిదేవులపల్లి మండలాల తహసిల్దార్లు జవహర్ లాల్, సురేష్, మిర్యాలగూడ డిప్యూటీ తహసిల్దార్ కల్పన, ఆర్.ఐ.లు రామకృష్ణ, సత్యనారాయణ, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ మిర్యాలగూడ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌడ్ శ్రీనివాస్ కార్యదర్శి వెంకటరమణ చౌదరి, పారిశ్రామికవేత్త కాంగ్రెస్ నాయకులు గుడిపాటి నవీన్, ప్రముఖ రైస్ మిల్లర్ రంగా శ్రీధర్, చిల్లంచర్ల శ్రీనివాస్, సబ్ కలెక్టర్, తహసిల్దార్ కార్యాలయాల సిబ్బంది, జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.



హుస్నాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 4 : తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, చిగురుమామిడి మండల ప్రధాన కార్యదర్శి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మంకు శ్రీనివాస్ రెడ్డి, గుండె పోటుతో అకాల మరణం చెందడంపై హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. శనివారం నవాబుపేట చేరుకున్న మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మంకు శ్రీనివాస్ రెడ్డి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అతని మృతదేహంపై గులాబీ జెండా కప్పి, పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో మంకు శ్రీనివాస్ రెడ్డి నిబద్ధత కలిగిన కార్యకర్తగా పోరాటం చేశారని, ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. శ్రీనివాస్ రెడ్డి మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అన్నారు, పార్టీ జెండా భుజాన వేసుకొని అలుపెరగకుండా తెలంగాణ ఉద్యమంలో తన వంతు పాత్ర పోషించారన్నారు. పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి నిబద్ధతతో, అందరితో మర్యాదగా ఉండేవారని గుర్తు చేశారు శ్రీనివాస్ రెడ్డితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేశారు. శ్రీనివాసరెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకుడు కొత్త శ్రీనివాసరెడ్డి, మండల మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## నిరసన వ్యక్తం చేసిన సమగ్ర శిక్ష ఉద్యోగులు



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 4 : విద్యాశాఖ లోని సమగ్ర శిక్ష విభాగం నందు విధులు నిర్వహిస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండు వాద్ద మానవహార చేస్తూ నిరసన తెలిపారు, అక్కడి నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జెఎసి జిల్లా అధ్యక్షులు రాంపంగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు విద్యాశాఖ లో చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారని విధులు నిర్వహిస్తున్నారని, తమ కుటుంబాల పోషణ కష్టంగా మారిందని అన్నారు. కెజివిబి లలో మరియు ప్రభుత్వ పాఠశాలల యందు తాము భోధన మరియు భోధనేతర విభాగాలలో పనిచేస్తున్నామని చెప్పారు. అనేక సంవత్సరాల నుండి తాము అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేతగా తమను రెగ్యులర్ చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామిని అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెఎసి ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, ఉపాధ్యక్షులు రాంబాబు, రాష్ట్ర కార్యదర్శి గడ్డం శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ కె సయ్యద్, ఎస్ వొ లు శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, కాంపాడి శ్రీనివాస్, కవితా, షిరీన్, వెంకటరమణ, సుదర్శన్ , ఫయాజ్,నవీన్, తేజస్వి, సునీతరాణి తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వద సువార్త స్వస్థత సభల పాంప్లెట్స్




సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 4 : జిల్లా కేంద్రం లోని రెవ. డా. పి. జాన్ మార్క్ డబ్ల్యూ. యం. ఇచర్చ్ నందు సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ మరియు బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా లు కన్వీనర్లు గా 2025 జనవరి నెలలో తేది 12,13,14 ఆది, సోమ, మంగళవారం లలో సహోదరులు హ్యారీ గోమ్స్ ప్రసంగికులుగా హ్యారీ గోమ్స్ మినిస్ట్రీస్ వారి ఆశీర్వద సువార్త స్వస్థత సభలు సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నందు జరిగే సభల నిమిత్తం గెట్ టూ గెదర్ మీటింగ్ ఏర్పాటు చేయగా ఈ మిట్టింగ్ లో సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిఫ్ గౌరవ అధ్యక్షులు, మన్నా చర్చ్ సీనియర్ దైవజనులు బిషప్ సాల్మన్ రాజు, గౌరవ సలహాదారులు రెవ. డా. పి. జాన్ మార్క్, పాస్టర్ బి. జోవహర్ పాల్,రెవ. మిట్టగడుపుల హోజర్య, సూర్యాపేట పట్టణ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు అధ్యక్షులు రెవ. ఇంజమూరి గాబ్రియేల్, నియోజకవర్గం అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్, రెవ. డా ధరవత్ లాకు నాయాక్ లు ప్రార్థించి విజయవంతం చేయాలనీ పిలుపునిస్తూ పాంప్లెట్స్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమం లో రెవ. డా. రెమడాల రూబెన్,పాస్టర్ జి. బాబు రావు, పాస్టర్ రాజా బాబు,పాస్టర్ వి. పిలిఫ్, రెవ. డా. పంది మార్క్,చివ్వేంల అధ్యక్షులు రెవ. గుగులోత్ బాలాజీ నాయక్, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు పాస్టర్ యల్క ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ. ఏర్పుల క్రిస్టోఫర్,పెన్ పహాడ్ అధ్యక్షులు రెవ. డా. డి. జాన్ ప్రకాష్,పాస్టర్ తలకప్పల దయాకర్, పాస్టర్ బానోత్ శామ్యూల్,బానోత్ సుధాకర్,ధరవాత్ నాగు నాయక్,పాస్టర్ యం.రూబెన్,పాస్టర్ కొండేటి లాజర్,సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



మెదక్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 4 : ఉద్యోగం పెద్దదా చిన్నదా అనేది కాదు బాధ్యతగా క్రమశిక్షణగా విధి నిర్వహణ కర్తవ్యం గా భావించాలని అదనపు కలెక్టర్ కలెక్టర్ నగేష్ జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగులకు సూచించారు. శనివారం సమీకృత కలెక్టరేట్ ఆడిటోరియంలో గ్రూప్ -04 ఫోర్త్ ద్వారా జిల్లాలో 44 మంది యువత జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగులుగా ఎంపిక కావడం విధి నిర్వహణపై వర్క్ షాప్ ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో ఉద్యోగం సాధించడం చాలా గొప్ప విషయమని తొందరలో వీరందరికీ ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని కలెక్టరేట్ కార్యాలయంతో పాటు అన్ని మండలాల రెవిన్యూ కార్యాలయాలకు జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగులుగా కేటాయించడం జరుగుతుందని వివరించారు. రెవెన్యూ శాఖలో ఉద్యోగం సంపాదించడం, జిల్లాలోని బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అత్యంత చేరువలో మీ పాత్ర చాలా ముఖ్యమైందని అన్నారు. రెండే రెండు శాఖల ఒకటి రెవిన్యూ, రెండో వరుసలో పోలీస్ శాఖ అత్యంత కీలకంగా ఉండబోతాయని ఇందులో ప్రజలకు అవసరాల నిమిత్తం రెవెన్యూ శాఖ అత్యంత కీలకంగా ఉంటే , న్యాయపరమైన సమస్యలు భద్రతా చర్యలు పోలీస్ శాఖ సమకూర్చుందని వివరించారు. జూనియర్ అసిస్టెంట్లుగా కొలువులు సాధించి భవిష్యత్తులో మీకున్న విద్యా అర్హతలతో పదోన్నతులు సాధించి మీరు చేస్తున్న శాఖకు, వృత్తికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అంతకుముందు వికారాబాద్ రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ సురేష్ పోత్ ధార్ రెవిన్యూ చట్టాలు, ఆర్టిఐ యాక్ట్, సర్వీస్ మేటర్స్, బాధ్యతగా కొలువుల నిర్వహణ సంబంధిత అంశాలపై జిల్లాలో గ్రూప్ ఫోర్త్ పరీక్షల ద్వారా ఎంపికైన 44 మంది జూనియర్ అసిస్టెంట్ అభ్యర్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి భుజంగరావు, కలెక్టరేట్ ఏవో యునస్, తాసిల్దార్, శ్రీనివాస చారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలి



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 4 : తెలంగాణా మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాపితంగా అన్నీ మున్సిపల్ కార్యాలయాల ఎదుట జరుగుతున్న ధర్నాలో భాగంగా శనివారం నాడు స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నెమ్మాది వేంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాపితంగా మున్సిపాలిటీ లో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనం అమలు చేయకుండా వెట్టి చాకిరీ చేయించుకుంటూ కొత్తగా వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వము కార్మికుల ఎడల సవితి తల్లి ప్రేమ చూపుతుందని ఆయన అన్నారు. కనీసం కార్మికులు బ్రతకటానికి 26 వేలు ఇవ్వాలని దేశా అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును పాలకులు అమలు చేయక పోవడం ఏమిటని నెమ్మాది ప్రశ్నించారు. మున్సిపాలిటీ లో వివిధ కేటగిరి లలో పని చేసే కార్మికులు పేద కుటుంబానికి చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల కుటుంబాల నుండి వచ్చిన వారని స్వంత ఆస్తి ఇల్లు వాకిలి లేని వారే ఎక్కువ గా ఉన్నారని, పెరిగిన ధరలు వచ్చీ రాని చాలి చాలని వేతనాలతో పోల్చికున్నప్పుడు ఏ మాత్రం కూడా సరిపోయే పరిస్తితి లేదనీ, అనారోగ్య సమస్యలు, పిల్లల చదువులు, ఇంటి కీరాయిలు చెల్లించ లేక కార్మికులు తీవ్రమైన మానసిక వత్తిడితో జీవిస్తున్నారని నెమ్మాది వాపోయారు... సూర్యాపేట మున్సిపాలిటీ లో పిఎఫ్ సవంత్సర కాలం నుండి చేయకుండ కమీషనర్ తాత్సారం చేస్తున్నారని, రాత్రి పూట 13 మంది సూర్యాపేట మెయిన్ రొడ్డులు మీద పారిశ్యుద్ధ పనులు చేయటం వల్ల ప్రమాదాలు జరిగిన పట్టించుకునే నాథుడే కరువయ్యాడనీ వారికి సరైన వైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్యాలయం లో పనిచేసే ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులకు కేటగిరి వారీగా వేతనాలు పెంచాలని నెమ్మాది డిమాండ్, సవంట్సరానికి రెండు జతల బట్టలు చెప్పులు నూనే సబ్బులు ఇవ్వాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, ప్రమాద భీమా గుర్తింపు కార్డులు, ఇవ్వాలని, అర్హులైన వారికి జావాన్ పోస్టులు ఇవ్వాలని, పారిష్యుద్ధ పరికరాలు ఇవ్వాలని, పండుగ పూట సెలవులు ఇవ్వాలని తదితర అంశాలపై కూడిన విన్నతి పత్రం కమీషనర్ శ్రీనివాస్ కు అందజేశారు. ఈ కార్యక్రమము లో మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వోగోటీ దశరథ, మాజీ రాష్ట్ర కమిటి సభ్యులు చాగంటి రమణ, కార్యదర్శి శివ, ఎల్లమ్మ, పాండు, సామ్యూషన్, వెంకన్న, ధనమ్మ, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గండూరి క్రపాకర్ జన్మదిన వేడుకలు

సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 4 : జిల్లా కేంద్రంలో విద్యానగర్ నందు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, నిత్యం ప్రజలకు అందుబాటులో వుండే బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి క్రపాకర్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయన నివాసం వద్ద పలువురు ప్రముఖులు, పార్టీ నాయకులు అభిమానులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. లయన్స్ క్లబ్, వాసవి క్లబ్ ప్రతినిధులు, వ్యాపార సంస్థల ప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయం నందు జరిగిన వేడుకలలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి గండూరి క్రపాకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గండూరి ప్రకాష్, వల్దాస్ జాని, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

హుస్నాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 4 : సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రం లో నిర్మించ తలపెట్టిన అయ్యప్ప దేవాలయ సేవాసమితి ట్రస్ట్ సభ్యులు శనివారం వెంకటేశ్వర గార్డెన్ లో సమావేశం నిర్వహించారు దేవస్థానం నిర్మాణం కొరకు జరిగిన సమావేశంలో ప్రముఖ వ్యాపార వేత్త కీ"శే' స్వర్గీయ నీల రాజయ్య జ్ఞాపకార్థంగా వారి కుమారులు నీల ప్రభులింగమూర్తి, రవీందర్, అజయ్ (అంజు), వెంకటేశం ( యు కే ) లు 4 లక్షల ఒక వెయ్యి ఒకవంద పదహారు రూపాయలను చందా ప్రకటించగా శనివారం ఒక లక్షరూపాయలు చెక్ ను అయ్యప్ప సేవాసమితి సభ్యులకు ఇవ్వడం జరిగింది మిగతావి నిర్మాణ సమయంలో చెల్లిస్తామని హామీ ఇచ్చారు. స్థానిక మాజీ ఎంపీపీ పొన్నాల నవ్య లక్ష్మణ్ ఒక లక్ష ఒక వెయ్యి ఒక వంద పదహారు రూపాయలు ప్రకటించగా యాభై వేల రూపాయల చెక్కును అందజేశారు , వేముల (మాత)శ్రీనివాస్ ఒక లక్ష ఒక వెయ్యి ఒక వంద పదహారు రూపాయలు ప్రకటించగా యాభై వేయిల చెక్ ను అందజేశారు, చంచల్ చెరువుపల్లి తుటి చంద్రారెడ్డి ఒక లక్ష ఒక వెయ్యి ఒక వంద పదహారు రూపాయలు ప్రకటించగా ఇరవై అయిదు వేయిల రూపాయల చెక్ ను అందజేశారు. కోహెడ తాజా మాజి సర్పంచ్ పేరియల నవ్య దేవేందర్ రావు ఒక లక్ష ఒక వెయ్యి ఒక వంద పదహారు రూపాయలు చెల్లించారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ దాతలు ఇంకా ముందుకు రావాలని అయ్యప్ప కృపాకటాక్షాలు అందుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో దాతలతోపాటు అయ్యప్ప సేవా సమితి ట్రస్ట్ సభ్యుల గ్రామ ప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కుంటుపడుతున్న విద్యాబోధన




హుస్నాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 4 : డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ హుస్నాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నము జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో రాష్ట్ర కౌన్సిలర్ వి.వెంకట రమణా రెడ్డి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వాసుదేవరెడ్డి నూతన ఆంగ్ల సంవత్సరము 2025 డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిలర్ వి.వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ గత నెల రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న సమ్మె వలన రాష్ట్ర, జిల్లా, మండల పరిధిలో అనేక పనులు ఆగిపోయాయి. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ( కేజీబీవీ), అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో (యు ఆర్ ఎస్)విద్యాబోధన కుంటుపడిందని తెలిపారు. వారు చాలా సంవత్సరాల నుండి వెట్టి చాకిరి చేస్తున్నారని, సుప్రీంకోర్టు ఇచ్చిన సమాన పనికి సమాన వేతనం కు నోచుకోలేదని, ప్రస్తుత ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నెరవేర్చాలని అంతవరకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని వారిని చర్చలకు పిలిచి వారి న్యాయమైన డిమాండ్లను అన్నింటినీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వం గత సంవత్సర కాలంగా ఉపాధ్యాయులకు సంబంధించిన మెడికల్ బిల్లులు, జనరల్ ప్రావిడెంట్ ఫండ్ (జిపిఎఫ్) లోన్స్, పెన్షనర్స్ చెల్లింపులు వంటి సప్లమెంటరీ బిల్స్ ఆర్థిక సంవత్సరం ముగింపులోకి వస్తున్న ప్రస్తుత తరుణంలో అయినా వెంటనే చెల్లించాలని, ఇంకా జాప్యం చేయడం తగదని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షులు సంపత్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం పూర్తి అయినా వేతన సవరణ కమిటీ ( పి ఆర్ సి )అమలు కై చర్యలు చేపట్టక పోవడం, నాలుగు డియర్ నెస్ అలవెన్స్ (డి ఏ )ల బకాయిలు పేరుకుపోవడం వంటి ఆర్థిక సమస్యలు, పలు ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు ఇంకా కూడా పరిష్కారం కాకపోవడం విచారకరమని, ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ,మండల అధ్యక్షులు సంపత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రబాకర్ రెడ్డి,డిటిఎఫ్ హుస్నాబాద్ మంథల బాధ్యులు స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వీరారెడ్డి,సువర్ణలీల,రాజేందర్, మార్కండేయ, సుభాష్, శ్రీదర్, రమేష్, వెంకటమల్లు, కవిత, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు

## స్వాములకు అన్నదానం చేయడం హర్షణీయం




సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 4 : శ్రీ ధర్మశాస్త అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో నలభై రోజుల పాటు కఠినమైన నియమాలు, దీక్షలో వుండే అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం హర్షణీయమని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రం లోని క్యాంప్ కార్యాలయం నందు శనివారం నాడు శ్రీ ధర్మశాస్త అన్నదాన సేవాసమితి సభ్యులు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. మెమెంటో బహుకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ధర్మశాస్త సేవాసమితి అన్నదాన సేవాసమితి సభ్యులు యర్రంశెట్టి ఉపేందర్, గొట్టిపర్తి శ్రీకాంత్, వెంపటి పురుషోత్తం, బండారు రాజా, నిమ్మల శ్రీను, రాచకొండ కృష్ణ, పుట్ట కిషోర్, మేరెడ్డి ప్రకాష్, మైలార్ శెట్టి కృష్ణ, కుమ్మరికుంట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.



విశాఖపట్టణం, జనవరి 4: వైజాగ్ వాసులకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. ఎన్నో ఏళ్లుగా వైజాగ్ వాసుల ఎదురు చూపులకు నేటి ప్రకటనతో తెరపడింది. విశాఖపట్నం జిల్లాలోని ఔఊ-516అలో అనకాపల్లి ? ఆనందపురం ఔఊ-16 కారిడార్‌ను శీలానగర్ జంక్షన్‌కు కలుపుతూ రహదారిని అభివృద్ధి చేసేందుకు కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ప్రకటన విడుదల చేశారు. విశాఖపట్నం జిల్లాలోని ఔఊ-516అలో అనకాపల్లి ? ఆనందపురం ఔఊ-16 కారిడార్ ఉంది. ఈ రహదారిలో నిరంతరం వాహనాల రద్దీ అధికంగా ఉంటుంది. అయితే దగ్గరలోని శీలానగర్ జంక్షన్‌కు 6 లైన్ల రహదారిని విస్తృత కార్యాలయం దగ్గర ముగుస్తుందన్నారు. ఈ రహదారి అభివృద్ధి చేయడం ద్వార, ట్రాఫిక్ అంతరాయాలను అధిగమించడం సాధ్యమవుతుందన్నారు. శీలానగర్ ? ఆనందపురం ట్రాఫిక్‌ను వేరు చేయడం ద్వారా విశాఖపట్నం పోర్టుకు కనెక్టివిటీ గణనీయంగా పెంచుతుందని గడ్కరి అన్నారు. ఈ ప్రకటనపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి గడ్కరికి కృతజ్ఞతలు తెలిపారు. పీఎం నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబుల దూరదృష్టితో కూడిన నాయకత్వంలో, ఏపీలో మౌలిక సదుపాయాల అభివృద్ధి జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో ఏపీ విశేషమైన పురోగతిని సాధిస్తోందని పవన్ అభిప్రాయపడ్డారు. తాజాగా రహదారిని విస్తరించడం ద్వార, వైజాగ్ వాసుల కల నెరవేరిందని పవన్ ట్వీట్ చేశారు.

వైయస్ఆర్ కాంగ్రెస్

విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 4: ఏపీలో అధికారం కోల్పోయిన వైసీపీకి వరుస పెట్టి షాక్‌లు తగులుతున్నాయి. ఓవైపు మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు వలస బాట పడుతుండగా..ఇక సిట్టింగ్ ఎమ్మె ల్సీలు కూడా జంపింగ్ జపాంగ్ అంటున్నారు. మండలిలో మెజార్టీ ఉండటంతో ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టే ప్రయత్నం చేస్తున్న వైసీపీకి సొంత పార్టీ ఎమ్మెల్సీలు ఝలక్ ఇస్తున్నారు. పోతుల సునీత, కర్రి పద్మశ్రీ, బల్లి కల్యాణ్ చక్రవర్తి ఇప్పటికే టీడీపీలో చేరారు. ఆ ముగ్గురి రాజీనామాలను మండలి ఛైర్మన్ ఆమోదించలేదు. ఇక లేటెస్ట్‌గా జయమంగళ వెంకటరమణ జనసేన కండువా కప్పుకున్నారు. ఇక రాయలసీమకు చెందిన ఎమ్మెల్సీ, మండలి వైస్ ఛైర్మన్ జకియా ఖానమ్..ఈ మధ్యే కడప పర్యటనకు వెళ్లిన డిప్యూటీ సీఎం పవన్‌ను కలిశారు. అంతకముందు మంత్రి లోకేశ్‌ను కలిశారు జకియా. అయితే టీటీడీ సిఫార్సు లేఖల విషయంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న జకియాను చేర్చుకోవడంపై టీడీపీ ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే జనసేనలో చేరే ప్రయత్నాలు ముమ్మరం చేశారట జకియా. ఇక ఇందుకూరి రఘురాజు టీడీపీ కండువా కప్పుకోకపోయినా ఎన్నికల ముందు కూటమి గెలుపునకు సహకరించారు. ఏపీ శాసనమండలిలో 58 మంది సభ్యులకు గాను ప్రస్తుతం వైసీపీకి 30 మంది, టీడీపీకి 9, జనసేనకు 1, పీడీఎఫ్‌కు 2, ఇండిపెండెంట్లు 4, నామినేటెడ్ సభ్యులు 8 మంది ఉన్నారు. అయితే వైసీపీ 30 మంది సభ్యుల్లో చాలా మంది భావిస్తున్నారు. అందుకే దాదాపు పది మంది మండలి సభ్యులు టీడీపీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నా, సైకిల్ పార్టీ గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడం లేదట. ఇదే ఇప్పుడు పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ డిబేట్‌గా మారింది. టీడీపీ డోర్స్ ఓపెన్ చేస్తే మండలిలో వైసీపీ సీట్ల సంఖ్య తగ్గడం ఖాయమన్న చర్చ జరుగుతోంది. అయితే వైసీపీ బలాన్ని మండలిలో తగ్గించేద్దామని కూటమి వేస్తున్న స్కెచ్‌కు పలువురు ఎమ్మెల్సీలు అట్రాక్ట్ అవుతున్నారు. కొందరు ఎమ్మెల్సీలు అయితే తామంతట తామే..అయితే టీడీపీలో లేకపోతే జనసేనలో చేరేందుకు ఉవ్విళ్లూరుతున్నారటమరోవైపు పార్టీ కండువా మారిస్తే అనర్హత వేటు పడుతుందన్న అంశం తెరమీదకు వస్తోంది. పార్టీ మారిన ఎమ్మెల్సీల విషయంలో వైసీపీ న్యాయపోరాటం చేస్తోంది. మండలి ఛైర్మన్‌కు ఫిర్యాదు చేసి ఒత్తిడి తెస్తుంది. అయితే ఎమ్మెల్సీలు రాజీనామా చేసి పార్టీ మారుతుండటం..వాళ్ల రిజైన్ లెటర్లు మండలి ఛైర్మన్ దగ్గర పెండింగ్‌లో ఉండటంతో ఇప్పటికే పార్టీ మారిన ఎమ్మెల్సీలకు సమస్యలు రావడం లేదు. నలుగురైదుగురు వెళ్లినా ప్రస్తుతానికి అయితే శాసన మండలిలో వైసీపీ సేఫ్‌గానే ఉంది. పెద్ద మొత్తంలో ఎమ్మెల్సీలు పార్టీ మారేందుకు రెడీ అయితే మాత్రం విలీనం వైపు అడుగులు పడే అవకాశం ఉంది. ప్రస్తుతం మండలిలో ప్రతిపక్ష నేతగా వైసీపీని లీడ్ చేస్తున్నారు ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ. గత ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్యే టికెట్ దక్కని నేతలు కొందరు ఎమ్మెల్సీలు.. తమ సొంత పనుల కోసం, వ్యక్తిగత అవసరాల కోసం జంప్ అవుతున్న వారు మరికొందరు ఉన్నారు. ఇలా అధికారం కోల్పోయిన షాక్ నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న వైసీపీకి వరుస ఝలక్‌లు ఇబ్బందికి గురి చేస్తున్నాయి.

# ఆ మూడింటిపైనే ఆశలు

విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 4: రాష్ట్ర విభజన జరిగి 2014 తర్వాత ముఖ్యమంత్రి అయిన తర్వాత నుంచి కేవలం మూడు అంశాలనే ఎక్కువగా ప్రస్తావిస్తున్నారు. నాడు ఐదేళ్లలో ఆ మూడు పనులు పూర్తి చేయలేకపోయారు. అందులో ఒకటి రాజధాని అమరావతి. రెండోది పోలవరం. మూడోది నదుల అనుసంధానం. ఇప్పుడు 2024లోనూ అవే సబ్జెక్టులు ఏపీ చుట్టూ తిరుగుతున్నాయి. కాదు.. కాదు.. చంద్రబాబు వాటిని ఏమాత్రం మర్చిపోలేదు. వాటి వెనక పడుతున్నారు. ఆ మూడింటి గురించే ఎక్కువగా ప్రస్తావిస్తుంటారు. ? వేదిక ఎక్కడయినా... ఏ సభలో ఆయన ప్రసంగించినా... అది వేదిక ఎక్కడయినా.. ఏపీలోనైనా.. విదేశాల్లోనైనా ఈ మూడు అంశాలు ప్రస్తావనకు రాకుండా ఆగవు. అయితే ఈసారి మాత్రం అమరావతిపై కొంత అడుగులు వేస్తున్నట్లే కనిపిస్తుంది. ఎక్కడ పట్టినా ఆయన అమరావతి గురించి మాత్రమే ప్రస్తావిస్తున్నారు. రాజధాని నిర్మాణం పూర్తయితే సంపద దానంతట అదే పెరుగుతుందని ఆయన భావిస్తున్నారు. కానీ మళ్లీ హైకోర్టు, అసెంబ్లీ భవనాల నిర్మాణాలను చేపడుతున్నారు. అలాగే రహదారుల నిర్మాణం కూడా పూర్తి కావాలని సంకల్పించారు. ఈ నెలలోనే పనులను ప్రారంభించేందుకు సిద్ధమవుతారు. ప్రతిష్టాత్మకమైన సంస్థలను అమరావతికి తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అక్కడే ఆయన ఐదు ఎకరాలను కొనుగోలు చేసి ఇంటి నిర్మాణం చేపడతానని ప్రకటించి ఇక్కడి భూములకు హైప్ తెచ్చే ప్రయత్నంచేశారు.. ఇక పోలవరం పనులను కూడా ఈ నెలలోనే ప్రారంభించాలని రెడీ అవుతున్నారు. ఇటీవల పోలవరం ప్రాజెక్టును సందర్శించి సమీక్ష చేసిన అనంతరం ఆయన జనవరి నెల నుంచి పనులు ప్రారంభించాలని అధికారులకు టైం బౌండ్ కార్యక్రమాన్ని కూడా నిర్దేశించారు. పోలవరం నిర్మాణ పనులను ఈసారైనా పూర్తిచేయగలరా? అన్న అనుమానం టీడీపీ నేతల్లోనే వ్యక్తమవుతుంది. ఎందుకంటే భారీ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కావాలంటే కేంద్ర ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయిలో సహకారం కావాల్సి ఉంటుంది. నిర్వాసితులకు పరిహారం, పునరావాసం వంటివి కల్పించాల్సి ఉంటుంది. వీటన్నింటినీ అధిగమించుకుని ఈ టర్మ్ లో దానిని పూర్తిచేయగలిగితేనే చంద్రబాబుకు రాజకీయంగా ఇబ్బందులుండవు మరోవైపు నదుల అనుసంధానం గురించి కూడా పదే పదే ప్రస్తావిస్తుంటారు. గోదావరి నది నీటిని రాష్ట్ర మంతటా నింపి ఆయకట్టు పెంచాలన్నది ఆయన ఆకాంక్ష. దానికి జలహారతి అని పేరు పెట్టారు. మరి దీనిని ప్రారంభించాలంటే వేల కోట్ల రూపాయల నిధులు అవసమవుతాయి. ప్రాజెక్టుల నిర్మాణం,నిర్వహణ ప్రయివేటు సంస్థలకు అప్పగించాలనుకుంటున్నారన్న విమర్శలు కూడా ఆయన లెక్కచేయడం లేదు. తాను అనుకున్నదే చేస్తానని చెబుతున్నారు. ఈ మూడు అంశాలకు సంబంధించి వేల కోట్ల రూపాయలు వెచ్చించేందుకు సిద్ధమయిన చంద్రబాబు సూపర్ సిక్స్ హామీల అమలుకు వచ్చేసరికి మాత్రం బీదపలుకులు పలుకుతుండటంపై ప్రజల్లో ఒకరకమైన అసంతృప్తి నెలకొంది. కానీ చంద్రబాబు మాత్రం ఈ మూడు అంశాలనే ముందుకు తెస్తూ ఆ విధంగా ముందుకు వెళుతున్నారన్నమాట మంత్రులకు క్లాస్: అదే సయమంలో కేబినెట్ లో అధికారిక చర్చముగిసిన తర్వాత ప్రత్యేకంగా చంద్రబాబు నాయుడు మంత్రులతో సమావేశమయ్యారు. అయితే ఈ సందర్భంగా మంత్రులకు క్లాస్ పీకినట్లు తెలిసింది. ఆరు నెలలు కావస్తున్నప్పటికీ ఇంకా పనితీరు మెరుగుపర్చుకోక పోవడంపై ఒకింత అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. సీనియర్లను పక్కన పెట్టి జూనియర్లయినా పార్టీకి, ఇటు ప్రభుత్వానికి ఉపయోగపడతారని భావించి కేబినెట్ లో చోటు కల్పిస్తే కనీస బాధ్యతలేకుండా వ్యవహరించడమేంటని ప్రశ్నించినట్లు తెలిసింది. కొందరి పేర్లు పెట్టి మరీ ఇలాగయితే తాను తీవ్రమైన నిర్ణయాలను తీసుకోవాల్సి ఉంటుందని, ఎప్పటికప్పుడు తప్పులు కౌంట్ అవుతున్నాయని కూడా చంద్రబాబు హెచ్చరించినట్లు సమాచారం.

## ఆరాం ఘర్ బ్రిడ్జి ప్రారంభానికి ముహూర్తం

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 4: హైదరాబాద్‌లోని ఆరాంఘర్ నుండి జూ పార్క్ వరకు నిర్మించిన ఫ్లైఓవర్ ప్రారంభ తేదీ వాయిదా పడింది. దీంతో ట్రాఫిక్ కష్టాల నుంచి ఉపశమనం పొందేందుకు హైదరాబాద్ వాసులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ ఫ్లైఓవర్ ప్రారంభమైతే.. ఆరాంఘర్- బహదూర్‌పురా మధ్య ట్రాఫిక్ కష్టాలు తప్పనున్నాయి. ఈ ఫ్లైఓవర్ నిర్మాణంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించారు. ఫ్లైఓవర్ ప్రారంభోత్సవం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని స్థానికులు చెబుతున్నారు. ఎందుకంటే ఇది ఈ ప్రాంతంలో ట్రాఫిక్‌ను తగ్గిస్తుందని అంటున్నారు. ఫ్లైఓవర్ ప్రారంభం అయితే.. కొన్ని సంవత్సరాలుగా ఉన్న గుంతల రోడ్డు నుండి ఉపశమనం లభిస్తుందని చెబుతున్నారు. మొదట డిసెంబర్ 3, 2024న ప్రారంభించాలని జీహెచ్ఎంసీ నిర్ణయించింది. అయితే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీన్ని ప్రారంభించాలని అనుకున్న తర్వాత.. వాయిదా వేశారు. మళ్లీ ఎప్పుడు అనేది ఇంకా ప్రకటించలేదు. ఈ ఫ్లైఓవర్ 4.04 కిలోమీటర్లు ఉంది. ఇది హైదరాబాద్‌లోని రెండో పొడవైన ఫ్లైఓవర్‌గా నిలిచింది. ఆరు లేన్లలో దీన్ని నిర్మించారు. రెండు వైపులా రాకపోకలు సాగించవచ్చు. ఆరాంఘర్ ఫ్లైఓవర్ ప్రారంభించిన తర్వాత.. హైదరాబాద్‌లోని అనేక కీలక ప్రాంతాలలో ట్రాఫిక్ రద్దీ తగ్గనుంది. ముఖ్యంగా ఆరాంఘర్, శాస్త్రిపురం, కాలాపత్తర్, దారుల్ ఉలూమ్, శివ్రాంపల్లి, హసన్‌నగర్ ప్రాంతాల్లో ట్రాఫిక్ కష్టాలు తగ్గనున్నాయి. ఈ ఫ్లైఓవర్ నిర్మాణం నగర అభివృద్ధికి ఒక నిదర్శనం అని అధికారులు చెబుతున్నారు. ఇది నగరాన్ని ఆధునికంగా మార్చడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఫ్లైఓవర్ నిర్మాణం వల్ల ఈ ప్రాంతంలోని సామాజిక, ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయని భావిస్తున్నారు. ఈ ఫ్లైఓవర్‌ను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వ్యూహాత్మక రహదారి అభివృద్ధి పథకం (ఎస్సార్‌డీపీ)లో భాగంగా నిర్మించారు

## అంబేద్కర్ భవనంలో నిర్వహిస్తున్న అంగన్వాడి 2 ను తొలగించాలి

నేరేడుచర్ల, యదార్థవాది ప్రతినిధి, జనవరి 4: నేరేడుచర్ల మండల పరిధిలోని పెంచికల్ దిన్నె గ్రామంలో గల అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రం 2 ను తక్షణమే తొలగించాలని అంగన్వాడీ టీచర్ మరి సైదమ్మకు వినతి పత్రాన్ని అందజేసిన నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వూట్కూరి భార్గవ్ సైదులు. ఈ సందర్భంగా భార్గవ్ సైదులు మాట్లాడుతూ...గ్రామంలో అంగన్వాడి కేంద్రం రెండు కు అధికారిక భవనం లేనందున అంబేద్కర్ కమ్యూనిటీ హాలులోనే గత కొన్ని సంవత్సరాలుగా దాదాపు 16 నుండి 20 మంది చిన్నారులకు విద్యాభ్యాసాన్ని అందిస్తూ అదే భవనంలో కొనసాగుతున్నారని ఆయన అన్నారు. ఆ భవన నిర్మాణం అయి దాదాపు 30 సంవత్సరాలు అవుతుందని ప్రస్తుతం భవన స్లాపు పెచ్చులుగా రాలుతూ పిల్లలకు చాలా ప్రమాదకరంగా ఉందని తక్షణమే భవనాన్ని కాళీ చేసి మరో స్థానంలో అంగన్వాడి కేంద్రంను ఏర్పాటు చేసుకోగలరని ఆయన కోరారు. ఇట్టి భవనాన్ని నూతనంగా నిర్మించేందుకు నిధుల కోసం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులతో కలిసి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మరియు నీటిపారుదల శాఖ మాత్యులు కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డికి తెలియజేసి మరల అదే స్థానంలో నూతనభవన ఏర్పాటుకు కృషి చేస్తామని ఆయన అన్నారు.

## జాతీయ కరాటే పోటీల్లో బంగారు, వెండి పతకాలు సాధించిన మంథని విద్యార్థిని



మంథని, యదార్థవాది ప్రతినిధి, జనవరి 4: జాతీయ కరాటే పోటీల్లో మంథని పట్టణానికి చెందిన కరాటే విద్యార్థిని బంగారు, వెండి పతకాలు సాధించింది. మధ్యప్రదేశ్ లోని గ్వాలియర్లో మూడు రోజులపాటుజరిగిన జాతీయస్థాయి కరాటేపోటీల్లోకరాటే శిక్షకులు, రాష్ట్రరిఫరీ కమిషన్ కావేటి సమ్మయ్య ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా మంథని కి చెందిన జపాన్ సిటోరియు కరాటే అకాడమీ విద్యార్థిని మెట్టు హాసిని సీనియర్ 66 కేజీలు 18 సంవత్సరాల కథ లో బంగారు పతకం మరియు కుమితే విభాగంలో వెండి పతకం సాధించింది. ఈ పథకాలు సాధించిన విద్యార్థిని జపాన్ సిటోరియు కరాటే జాతీయ ఉపాధ్యక్షులు పాలకుర్తి పాపయ్య, రాష్ట్ర కార్య నిర్వహణ అధ్యక్షులు గుంటుపల్లి సమ్మయ్య, కాయ్ రాష్ట్ర అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్, ప్రసన్న ఇన్స్ట్రక్టర్స్ నాగెల్లి రాకేష్, కావేటి శివ గణేష్ జడగల శివానిలు అభినందించారు.

## ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ పరిశ్రమలో భారీ పేలుడు

**పేలుడు ధాటికి ఒకరు మృతి... ఏడుగురికి తీవ్ర గాయాలు**

యాదాద్రి భువనగిరి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 4: యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట మండలంలో శనివారం ఉదయం భారీ పేలుడు సంభవించింది. పెద్దకందుకూరులో ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ పరిశ్రమలో సంభవించిన పేలుడు ధాటికి ఒకరు మృతి చెందారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. మరో ఆరుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతుడిని బచ్చన్నపేట్ గ్రామానికి చెందిన ఎం కనకయ్యగా గుర్తించారు. పరిస్థితి విషమంగా ఉన్న ప్రకాశ్‌ను మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. మిగతా కార్మికులను చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు. ఎమర్జెన్సీ సైరన్‌తో పరిశ్రమ యాజమాన్యం కార్మికులను అప్రమత్తం చేసింది. దీంతో భయంతో కార్మికులు బయటకు పరుగులు తీశారు. బాధితుల కుటుంబాలు పరిశ్రమ వద్దకు చేరుకున్నారు. వారు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. పేలుడుకు గల కారణాలు తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ఆరువేల కోట్లు ఎక్కడ..

ముంబై, యదార్థవాది ప్రతినిధి, జనవరి 4: రూ.2,000 నోట్లను దేశీయ మార్కెట్లో వినియోగం నుంచి ఆర్బీఐ ఎప్పుడో తీసేసింది. అవును.. ఈ నోట్లు ఇప్పుడు వినియోగంలో లేవు. ఆగండి.. ఆగండి.. అంటే అప్పట్లో రూ.1000, రూ.500 నోట్ల రద్దులా పూర్తిగా పనికి రాకుండా పోలేదు. కేవలం వినియోగంలో లేవు అంతే. తేడా ఏంటి అంటారా.. ఏంటంటే.. ఈ నోట్ల విలువను ఆర్బీఐ రద్దు చేయలేదు. కేవలం.. మార్కెట్ నుంచి ఉపసంహరించుకుంటోంది. అంటే.. బ్యాంకుల ద్వారా ఈ నోట్లను ఎవరికీ ఇవ్వరు. బ్యాంకుల దగ్గరకు వచ్చిన నోట్లన్నింటినీ సేకరించి.. ఆర్బీఐ దగ్గరకు పంపుతారు. అలా.. ఆర్బీఐ జారీ చేసిన రూ.2 వేల నోట్లన్నీ తిరిగి వచ్చేసిన తర్వాత.. వాటిని రద్దు చేసే అవకాశాలున్నాయి..పెద్ద నోట్ల రద్దు సమయంలో ప్రవేశపెట్టిన రూ.2,000 నోట్లను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెనకి తీసేసుకుంది. అప్పటి అవసరాలు మేరకు ఈ నోట్లను ముద్రించి వినియోగంలోకి తీసుకువచ్చిన ఆర్బీఐ? ఇప్పుడు వీటి అవసరం తీరడంతో వ్యవస్థ నుంచి తొలగిస్తోంది. ఇందులో భాగంగానే.. 2023 మే 19న రూ.2 వేల నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించింది. దీంతో సామాన్య జనం నుంచి వ్యాపారుల వరకు.. వారి దగ్గరున్న రూ.2,000 నోట్లను బ్యాంకుల్లో మార్పిడి చేసుకున్నారు. కాగా తాజాగా ఆర్బీఐ కీలక ప్రకటన విడుదల చేసింది. దేశీయ విపణిలో ఉన్న మొత్తం రూ.2 నోట్లలో దాదాపు 98.12% తిరిగి వచ్చేసినట్లు తెలిపింది. ప్రజల వద్ద ఇంకా.. 6,991 కోట్ల విలువైన నోట్లు ఉన్నట్లు వెల్లడించింది. ఈ డబ్బులు సైతం తిరిగి బ్యాంకింగ్ వ్యవస్థలోకి వస్తే.. రూ.2 వేల నోట్ల విలువను పూర్తిగా రద్దు చేయాలని భావిస్తోంది. కానీ.. రోజులు గడుస్తున్నా.. అవి మాత్రం తిరిగి రావడం లేదు.ఎప్పుడు వస్తుందని ఆర్మీ ఎదురుచూస్తుంది కానీ ఇప్పటివరకు అవి తిరిగి బ్యాంకులు చేరుకుపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆర్బీఐ కీలక మార్గదర్శకలను విడుదల చేసింది మీ వద్ద 2000 రూపాయల నోట్లు ఉంటే వాటిని ఏ విధంగా మార్చుకోవచ్చు తెలుపుతూ ప్రకటన విడుదల చేసింది.కాగా.. 2023 మే నెలలో రూ.2 వేల నోట్ల ఉపసంహరణ ప్రకటన చేసే నాటికి దేశీయ విపణిలో ఏకంగా రూ.3.56 లక్షల కోట్ల విలువైన రూ.2000 నోట్లు చలామణిలో ఉన్నాయని ఆర్బీఐ వెల్లడించింది. ఆ తర్వాత క్రమంగా వాటిని విపణి నుంచి తిరిగి ఉపసంహరించుకుంటూ వస్తున్న ఆర్బీఐ..మొదట్లో దేశంలోని అన్ని బ్యాంక్ శాఖల్లో వీటిని మార్చుకునేందుకు అవకాశం కల్పించింది. ఇప్పుడు మాత్రం..బ్యాంకులు వీడిని స్వీకరించేందుకు, మార్పిడి చేసేందుకు అనుమతి లేదు. దీంతో.. ప్రత్యామ్నాయంగా.. దేశంలోని 19 ప్రాంతీయ కార్యాలయాల్లోనే ఈ నోట్లను మార్పిడి చేసుకునేందుకు అవకాశం కల్పించారు.మీ దగ్గర ఇంకా రూ.2 వేల నోట్లు ఉంటే వాటిని మార్చుకునేందుకు ఆర్బీఐ సులభతర విధానాన్ని అమలు చేస్తుంది. ఇందులో భాగంగా ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాల్లో ఈ నోట్లను మార్పిడి చేసుకోవచ్చు. ఈ కార్యాలయాలు అహ్మదాబాద్, బెంగళూరు, బేలాపూర్, భోపాల్, భువనేశ్వర్, చండీఘర్, చెన్నై, గౌహతి, హైదరాబాద్, జైపూర్, జమ్మూ, కాన్పూర్, కోల్ కత్తా, లక్నో, ముంబై, నాగపూర్, న్యూఢిల్లీ, పాట్నా మరియు తిరువనంతపురంలోని కార్యాలయాల్లో నోట్లను డిపాజిట్ చేసుకోవచ్చు లేదా మార్పిడి చేసుకోవచ్చుమరో మార్గంలో సామాన్యులకు ఉపయోగపడేలా.. వారు పెద్ద నగరాల్లోని కార్యాలయాలకు వెళ్ళలేని పరిస్థితుల్లో తపాలా శాఖ ద్వారా రూ.2 వేల నోట్లను మార్చుకునే అవకాశం ఉంది. ఇందు కోసం ఇన్సూర్డ్ పోస్ట్ లేదా టీఎల్ఆర్ అనే రక్షణ కలిగిన కవర్ ని వినియోగించుకొని సురక్షితమైన మార్గంలో ఈ రూ.2 వేల నోట్లని మార్చుకోవచ్చని పోస్టల్ అధికారులు వెల్లడిస్తున్నారుఇందులో భాగంగా పోస్టల్ శాఖ జారీ చేసే ప్రత్యేక అప్లికేషన్ ను నోట్లు మార్చుకునేవారు పూర్తి చేయాల్సి ఉంటుంది ఇందులో వారి వ్యక్తిగత వివరాలతో పాటు ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, బ్యాంక్ పాస్ బుక్ మొదటి పేజీ జిరాక్స్ ను జత చేసి పోస్ట్ ఆఫీసులో రూ.2 వేల నోట్లను డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. ఈ వివరాలన్నిటినీ ఆర్బీఐ తనిఖీ చేసి వివరాలను సరిచూసుకుని రూ.2 వేల నోట్లను మార్పిడి చేసి.. ఆ సొమ్మును అప్లికేషన్ లో అందించిన బ్యాంక్ అకౌంట్ లోకి జమ చేస్తుంది. ఒక వ్యక్తి ఒకేసారి గరిష్టంగా రూ.2 లక్షలు ఈ విధానంలో నోట్ల మార్పిడి చేసుకోవచ్చని అధికారులు చెబుతున్నారు.

యాదాద్రి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 4: యాదగిరి గుట్ట పట్టణం లో లక్ష్మి నర్సింహ ఫంక్షన్ హాల్ లో జరిగిన తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ పవర్ మెన్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల కన్వీనర్, నాగర్ కర్నూల్ లోక్ సభ సభ్యులు డా. మల్లు రవి గారు , ఎమ్మెల్సీ కోదండరాంతో కలిసి హాజరైన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి..ఈ కార్యక్రమం లో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ సుధీర్, ప్రధాన కార్యదర్శి జి సాయిబాబా, 1104 యూనియన్ విద్యుత్ ఉద్యోగులు యూనియన్ నాయకులు ప్రముఖులు హాజరయ్యారు.

# అధిక దిగుబడులకు సేంద్రియ ఎరువులు వాడండి



ఆళ్లగడ్డ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 4: అధిక పంటల దిగుబడి పెంచేందుకు సేంద్రియ ఎరువులను వాడాలని షణ్ముఖ అగ్రిటెక్ సంస్థ మార్కెటింగ్ డెవలప్మెంట్ ఇంచార్జి పెద్ద వీరన్న, ఎఫ్ ఏ మద్దిలేటిరెడ్డి, సేల్స్ ఆఫీసర్ గురు మహేశ్వర్ రెడ్డిలుఅన్నారు.రైతులు సేంద్రియ ఎరువులు వాడటం వల్ల భూమి సారవంతంగా తయారవ్వటమే కాక పంటలఅధిక దిగుబడి పేరిగి రైతన్నలు అధిక లాభాలు పొందవచ్చు అన్నారు. ఈ సందర్భంగా శనివారం కడప జిల్లా, మైలవరం మండలం సి కొత్తపల్లి గ్రామంలో రైతు సోదరులకు షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ ఆధ్వర్యంలోసేంద్రియ ఎరువులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ సంస్థ రైతుసోదరులకు గత 14సంవత్సరాలుగానాణ్యమైన ఉత్పత్తులను అందిస్తూ అధిక దిగుబడులు సాదించేలా కృషి చేస్తున్నారని తెలిపారు. మా యొక్క ఉత్పత్తులైన వామ్ గోల్డ్, కింగ్ జైమ్, వసుధ గ్రాను లెస్,టెర్మినేటర్ 11, తేజస్ ప్లస్,తేజల్ ,మోక్ష ,గార్డియను, సూక్ష్మ పోషకాలైన భాగ్య ,భాగ్యమ్యాక్స్, సేంద్రీయ ఎరువులైన కీ అంతగాకుండా జీవ సస్యరక్షకాలైన అలాగే ఏకలవ్య వాడి అధిక దిగుబడులు సాధించవచ్చునని రైతులకు తెలియచేసారు. రైతన్నలు రసాయనిక ఎరువులు వాడటం పూర్తిగా తగ్గించి సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాలన్నారు. రసాయనిక ఎరువులు వాడటం వల్ల భూమిలో సారం తగ్గడంతో పాటు రైతులు ఎక్కువ పెట్టుబడి పెట్టాల్సి వస్తుందన్నారు. ఈ విషయం భూసార పరీక్షల్లో వెల్లడైందన్నారు కావున సేంద్రియ ఎరువులు వాడటం వల్ల రైతులకు తక్కువ పెట్టుబడి తో భూమిసారవంతంగాతయారవ్వడమే కాక పంట దిగుబడి అధికంగా వచ్చి రైతులు అధిక లాభాలు పొందుతారన్నారు. అనంతరం వ్యవసాయ పంట పొలాల్లో పర్యటించి రైతులకు మిర్చి వరి, కురగాయల పంటల పై వచ్చే చీడపీడల గురించివివరించడం జరిగిందన్నారు. కంపెనీ ఉత్పత్తులను గురించిరైతులకు తెలియజేసారు. ఈకార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



భారత్ బలపడుతోంది. ఆర్థిక శక్తిగా ఎదుగుతోంది. కొవిడ్‌తో కల్లోలంగా మారిన భారత ఆర్థిక వ్యవస్థ తిరిగి గాడిన పడుతోంది. ప్రపంచంలో అత్యధిక వేగంతో ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత నిలవనుంది. పలు రంగాలూ మెరుగైన పనితీరు కనబరుస్తున్నాయి. ముఖ్యంగా నవంబర్ నెలలో కోర్ సెక్టార్ గణాంకాలు 4.3 శాతంగా నమోదయ్యాయి.న్యూ ఇయర్ సందర్భంగా, దేశం ఆర్థిక రంగంలో ఉపశమనం కలిగించే వార్త ఇది. నవంబర్ 2024లో కోర్ సెక్టార్ 4 నెలల గరిష్ట స్థాయికి చేరుకుంది. నవంబర్ నెలలో కోర్ సెక్టార్ గణాంకాలు 4.3 శాతంగా నమోదయ్యాయి. అక్టోబర్ నెలలో ప్రధాన రంగాలు 4 శాతం దిగువన కనిపించాయి. గత ఏడాది ఇదే కాలంలో ఈ సంఖ్య దాదాపు 8 శాతంగా ఉంది. ప్రభుత్వం వివిధ కోర్ సెక్టార్ గణాంకాలను వెల్లడించింది.ఫార్మాస్యూటికల్స్, బయోటెక్నాలజీ, డిఫెన్స్, న్యూక్లియర్ ఎనర్జీ, స్పేస్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మరియు క్వాంటం కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బ్లాక్‌చెయిన్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలలో తన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ 2024 సంవత్సరం భారతదేశానికి కీలకమైన సంవత్సరంగా గుర్తింపునిచ్చింది. పరివర్తన విధానాలు, ఆవిష్కరణలు భారతదేశాన్ని ప్రపంచవ్యాప్తంగా నాయకత్వ స్థానానికి నడిపించాయి. స్థిరమైన, సమ్మిళిత వృద్ధికి దోహదపడ్డాయి. ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (ఖఒఎ), బల్క్ డ్రగ్ పార్క్స్ వంటి కార్యక్రమాల ద్వారా ఆధారితమైన 2024తో ముగిసిన దశాబ్దంలో భారతదేశ ఔషధ ఎగుమతులు 15 బిలియన్ల డాలర్ల నుండి 28 బిలియన్ డాలర్లకు పెరిగాయి. బయోటెక్నాలజీ 2014లో 10 బిలియన్ల నుండి 2024లో జూఆ 130 బిలియన్లకు 13 రెట్లు విస్తరించింది. 2030 నాటికి 300 బిలియన్ డాలర్ల లక్ష్యంగా పెట్టుకుంది.2024లో పురోగతిలో భారత్ మొట్టమొదటి స్వదేశీ యాంటీబయాటిక్, నాఫిత్రోమైసిన్, డ్రగ్-రెసిస్టెంట్ న్యుమోనియాకు వ్యతిరేకంగా విప్లవాత్మక చికిత్సను అందిస్తోంది. క్యాన్సర్ కోసం దేశంలోనే మొట్టమొదటి స్వదేశీ అంఖీ-ు సెల్ థెరపీ అయిన 19 అందుబాటులోకి వచ్చింది. 30 సంవత్సరాల తర్వాత పెన్సిలిన్ ఉ ఉత్పత్తిని పునఃప్రారంభించడం భారతదేశ ఔషధాల స్వయం-విశ్వాసాన్ని బలపరిచింది. ప్రపంచవ్యాప్తంగా, ఔషధ సరఫరా సవాళ్లను పరిష్కరించడానికి భారతదేశం దక్షిణ కొరియా, అమెరికా, జపాన్, ఇఅ లతో పాటు బయోఫార్మాస్యూటికల్ అలయన్స్‌లో చేరింది. విప్తవాత్మక సంస్కరణలు 2024లో దేశీయ ఉత్పత్తిని రికార్డు స్థాయిలో రూ.1.27 లక్షల కోట్లకు పెంచాయి. ఎగుమతులు 30 రెట్లు పెరిగాయి.ఇక నవంబర్ 2024లో ఎనిమిది ప్రధాన మౌలిక సదుపాయాల రంగాల ఉత్పత్తి 4.3 శాతం క్షీణించింది. విశేషమేమిటంటే అక్టోబర్‌లో ఈ సంఖ్య 3.7 శాతంగా నమోదైంది. నెలవారీ ప్రాతిపదికన, ఈ రంగాల ఉత్పత్తి వృద్ధి నవంబర్‌లో నాలుగు నెలల గరిష్ట స్థాయికి చేరుకుంది. మరోవైపు, ఏడాది క్రితం ఇదే నెలలో ఇది 7.9 శాతంగా ఉంది. అంటే వార్షిక ప్రాతిపదికన కోర్ సెక్టార్‌లో పెద్ద క్షీణత కనిపించింది. నవంబర్ 2024లో ముడి చమురు, సహజ వాయువు ఉత్పత్తి క్షీణించింది. బొగ్గు 7.5 శాతం, రిఫైనరీ ఉత్పత్తులు-7.5 శాతం, ఎరువులు-2.9 శాతం, ఉక్కు రెండు శాతం, విద్యుత్ ఉత్పత్తి వృద్ధి 4.8

ప్రధాన ప్రాథమిక పరిశ్రమలలో బొగ్గు, ముడి చమురు, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, ఉక్కు, సిమెంట్, విద్యుత్ ఉన్నాయి. పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపీ)లో 40.27 శాతం వాటాను కలిగి ఉంది. చీఫ్ ఎకనామిస్ట్, అదితి నాయర్, కోర్ సెక్టార్ పనితీరులో క్రమానుగత పెరుగుదల, ముఖ్యంగా సిమెంట్ ఉత్పత్తిలో బలమైన వృద్ధికి కారణమైందని అన్నారు. నవంబర్ 2024లో ఎఎఖ 5-7 శాతం వృద్ధి చెందుతుందని మేము భావిస్తున్నామని, ఇది ప్రధానంగా వేగవంతమైన మౌలిక సదుపాయాల రంగం వృద్ధి నుండి ప్రయోజనం పొందుతుందని ఆయన అన్నారు.కొత్త ఏడాది ఐటీ రంగానికి కలిసొచ్చేలా ఉంది. ఐటీ ఉద్యోగ నియామకాల్లో దాదాపు 20 శాతం వృద్ధి కనిపించే అవకాశం ఉందని హ్యూమన్ రిసోర్సెస్ (హెచ్ఆర్) ప్లాట్‌ఫామ్ ఫస్ట్‌మెరిడియన్ బిజినెస్ సర్వీసెస్ తెలిపింది. 2024 ఏడాది మొత్తం ఒక్కసారి కలియజూస్తే.. వేగవంతమైన డిజిటల్ పరివర్తన, అభివృద్ధి చెందుతున్న టెక్ ఉద్యోగ ప్రొఫైల్‌ను గమనించవచ్చు. దీని ప్రభావంతో ఐటీ ఉద్యోగాలకు డిమాండ్ భారీగా పెరిగింది. దీంతో 2025లో కొత్త ఉపాధి అవకాశాలలో ఇంటియన్ ఎి, టెక్ ఎకోసిస్టంలో 17 శాతం వృద్ధి ఖాయం అని ఫస్ట్‌మెరిడియన్ బిజినెస్ సర్వీసెస్ నివేదిక వెల్లడించింది.ఫస్ట్‌మెరిడియన్ బిజినెస్ సర్వీసెస్ సీఈఓ, ఐటీ స్టాఫింగ్ సునీల్ నెహ్రూ మాట్లాడుతూ.. కోవిడ్ సంక్షోభం తర్వాత ఐటీ రంగం తిరిగి ఊపందుకుంది. 2025లో మరింత వృద్ధి కొనసాగుతుంది. అదే సమయంలో అప్లికేషన్ డెవలపర్‌లు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, ఆవలూజూబ ఇంజనీర్లు, ంఎ, ఓఒ, సైబర్ వంటి ప్రొఫైల్‌లలో సగటున 20 శాతం పెరుగుదల ఖాయమని తెలిపారు. దీనితోపాటు 2024లో ట్రెండ్ సృష్టించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ంఎ) 2025లో మరింత వేగవంతంగా అభివృద్ధి చెందుతుందని నెహ్రూ పేర్కొన్నారు.ఈ రంగంలో డేటా అనలిస్ట్‌లు, డేటా ఇంజనీర్లు, డేటా సైంటిస్టులు వంటి ఇతర ప్రొఫైల్స్‌కు అధిక డిమాండ్ రానుంది. 2028 నాటికి ఒక్క ఉవని-ంఎ ఇండస్ట్రీలోనే ఏకంగా 10 లక్షల కొత్త ఉద్యోగావకాశాలు సృష్టిస్తుందని ఆయన అంచనా వేశారు. జెనరేటివ్ ంఎ ఇంజనీర్, అల్గారిథమ్ ఇంజనీర్, ంఎ సెక్యూరిటీ స్పెషలిస్ట్ వంటి ఉవని-ంఎ జాబ్స్‌కు వేతనాలు గతేడాది కంటే భారీగా పెరుగుతాయని పేర్కొన్నారు. ఇది దేశ జీడీపీలో 25-30 శాతం పెరుగుదలను సూచిస్తుంది.

# పాపం... నానిలు..



ఏలూరు, యదార్థవాది ప్రతినిధి, జనవరి 4: నాని. ఈ పేరు తెలుగు స్టేట్స్‌లో చాలా ఫేమస్. ఆ పేరున్న నేతలు రాజకీయాల్లో రాణిస్తుండటంలో ఇంకా పాపులర్ అయింది నాని అనే పేరు. నామ్ చోటా హై.. సౌండ్ బడా హై అన్నట్లుగా..గత ఐదేళ్లలో నాని అనే పేరు ఏపీలో ఓ మోత మోగింది. ఏ న్యూస్ చూసినా..ఎవరిని ఎవరు విమర్శించుకున్నా..నాని అనే పేరు లేకుండా ఏపీ రాజకీయం నడవ లేదు.ఇప్పుడు కూడా ఆ ముగ్గురు నేతలు నిత్యం వార్తల్లో ఉంటూనే వస్తున్నారు. 2019 నుంచి 2024 మధ్యలో అయితే ఏపీ పాలిటిక్స్‌లో నానీ అన్న పేరు ఎంత బాగా నలిగిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఏపీ రాజకీయాల్లో నానీలు చాలా మంది ఉన్నా..వారి అసలు పేర్లు వేరే అయినా..ఈజీగా పలికేలా ఉండే నాని అనే పేరు అయితే లైమ్‌లైట్‌లో ఉంటూ వచ్చింది.ముగ్గురు నానీలపై ఏపీ పాలిటిక్స్‌లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. గత ఐదేళ్లలో ఓ వెలుగు వెలిగారు ఆ ముగ్గురు నానీలు. వైసీపీ ప్రభుత్వంలో కొడాలి నాని, పేర్నినాని, ఆళ్లనాని ముగ్గురు మంత్రులుగా పనిచేశారు. వీరిలో ఇద్దరు ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన నేతలు అయితే మరొకరు పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ఆళ్లనాని అలియాస్ కాళీ కృష్ణ శ్రీనివాస్. ఇక గుడివాడలో కొడాలి వెంకటేశ్వరరావు అలియాస్ నాని వైసీపీలో ఫైర్ బ్రాండ్‌గా నిలిచారు.సెటైర్లు పంచులు వేస్తూ పేర్ని వెంకటరామయ్య అలియాస్ పేర్నినాని కూడా వైసీపీలో కీలకంగా ఉంటూ సమాచార మంత్రిగా వ్యవహరించారు. ఇలా ఈ ముగ్గురు నానీలు 2019 నుంచి 2022 దాకా మూడేళ్ల పాటు అమాత్యులుగా పనిచేశారు. ఆ తర్వాత ముగ్గురు పదవులు ఊడాయి. దాంతో మాజీమంత్రులు అయ్యారు. 2024 ఎన్నికల్లో వైసీపీ ఘోరంగా ఓటమి పాలు కావడంతో..నానీల పరిస్థితి గమ్మత్తుగా మారింది. ఒక్కొక్కరిది ఒక్కో కష్టం అన్నట్లుగా మారిపోయింది సీన్.ఎన్నికల రిజల్ట్ వచ్చిన వెంటనే కొడాలి నాని ఫుల్ సైలెంట్ అయిపోయారు. ఆయనను వరుస కేసులు చుట్టు ముడుతున్నాయి. కొడాలి నాని అనుచరులు అరెస్ట్ అవుతూ వస్తున్నారు. నాని మీద కూడా అక్కడక్కడ కేసులు నమోదయ్యాయి. విజిలెన్స్ ఎంక్వైరీలు జరుగుతున్నాయి. ఆయనను అరెస్ట్ చేయాలంటూ టీడీపీ క్యాడర్ నుంచి కూటమి ప్రభుత్వం మీద తీవ్ర ప్రెజర్ కొనసాగుతోంది. న్యూఇయర్‌లో కొడాలి నానికి కష్టాలు తప్పవన్న టాక్ వినిపిస్తోంది. ఇక మరో నేత ఆళ్లనాని వైసీపీకి రాజీనామా చేసి టీడీపీ గడప దగ్గర ఉన్నారు. ఆ పార్టీలో చేరేందుకు ఆయన వెయిట్ చేస్తున్నారు. అయితే ఆళ్లనాని సైకిల్ సవారీకి ఏలూరు టీడీపీ లీడర్లు బ్రేకులు వేస్తుండటంతో వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్నారు.పేర్నినాని మీడియా ముందుకు వచ్చి వైసీపీకి ఒక బలమైన వాయిస్‌గా ఉంటున్నా ఈ మధ్యే రేషన్ బియ్యం వ్యవహారంలో ఆయన చిక్కుల్లో పడ్డారు. పేర్నినానితో పాటు ఆయన సతీమణి మీద కేసు నమోదు అయింది. పేర్నినాని భార్య పోలీస్ విచారణకు హాజరు కావాల్సి వచ్చింది. ఇంకా నోటీసులు, అరెస్ట్‌లు అంటూ హంగామా కంటిన్యూ అవుతోంది. ఇలా ముగ్గురు నానీలకు ఇప్పుడు రాజకీయం అంతా రివర్స్ లో నడుస్తోంది.అలా ముగ్గురు నానిల చుట్టూ వెలుగులన్నీ పోయి చిమ్మ చీకట్లు కమ్ముకున్నట్లు అయింది. కొడాలి నాని అయితే గుడివాడ ముఖం కూడా చూడటం లేదట. అంతేకాదు కొడాలి నాని పాలిటిక్స్‌కు గుడ్‌బై చెప్పి తన సోదరుడి కుమారుడ్ని రాజకీయ వారసుడిగా ప్రకటిస్తారని కూడా ప్రచారం జరుగుతోంది. పేర్నినాని కూడా బాగా డీలా పడిపోతున్నారు. తన కుటుంబం మీద ఆరోపణలు రావడం..భార్య పోలీస్ విచారణను ఎదుర్కోవడంతో కలత చెందారట. ఆయన ఇప్పటికే ప్రత్యక్ష ఎన్నికలకు దూరంగా ఉండి గత ఎన్నికల్లో తన తనయుడు పేర్ని కిట్టును బరిలోకి దింపారు. ఇక ఆళ్లనాని కూడా టీడీపీలో చేరికకు గ్రీన్‌సిగ్నల్ రాకపోతే పొలిటికల్ చౌరస్తాలో నిలబడ్డట్లు అవుతుందని ఆళ్లనాని డైలమాలో ఉన్నారట. ఇక వీరితో పాటుగా మరో నాని..కేశినేని నాని. రాజకీయంగా ఆగమైన నాయకుల్లో ఆయన ఒకరు. విజయవాడ ఎంపీగా వరుసగా రెండు సార్లు టీడీపీ నుంచి గెలిచిన ఆయన 2024లో మాత్రం వైసీపీలో చేరి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లుగా ప్రకటించేశారు. అలా ఐదేళ్ల పాటు లైమ్‌లైట్‌లో ఉంటూ వచ్చిన నానీల రాజకీయం ఇప్పుడు తలకిందులైంది. ఇలా అయిందేంటి నానీ అంటూ టీడీపీ క్యాడర్ సెటైర్లు వేసే పరిస్థితి వచ్చేసింది.

# అమరావతి మెట్రో రోడ్ మ్యాప్ రెడీ



విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 4: విజయవాడ-అమరావతి మెట్రో రైల్ ప్రాజెక్టుకు సంబంధించి.. మెట్రో స్టేషన్ల స్థలాలను ఆంధ్రప్రదేశ్ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్.. ఖరారు చేసింది. ఫేజ్-1 కింద మొత్తం 38.4 కిలోమీటర్ల మేర మెట్రో అందుబాటులోకి రానుంది. కారిడార్- 1ఏలో గన్నవరం నుంచి పీఎన్బీఎస్ ఉంటుంది. దీంట్లో 22 స్టేషన్లు ఉండనున్నాయి. కారిడార్-2 బీలో పెనమలూరు నుంచి పీఎన్బీఎస్ వరకు 11 స్టేషన్లు ఉండనున్నాయి.కారిడార్- 1ఏ గన్నవరం నుండి పీఎన్‌బీఎస్ వరకు ఉంటుంది. దీంట్లో గన్నవరం బస్టాండ్, యోగాశ్రమం, విమానాశ్రయం, కేసరపల్లె, వేల్పూరు, గూడవలి, శ్రీ చైతన్య కళాశాల, నిడమనూరు రైల్వేస్టేషన్, ఎనికెపాడు, ఎంబిటి సెంటర్, ప్రసాదంపాడు, రామవరప్పాడు రింగ్, గుణదల, పడవలరేవు, సీతారామపురం ఎస్.సి. బీసెంట్ రోడ్, రైల్వే స్టేషన్ తూర్పు, రైల్వే స్టేషన్ సౌత్ స్టేషన్లు ఉండనున్నాయికారిడార్-2 బీ పీఎన్‌బీఎస్ నుండి పెనమలూరు వరకు ఉంటుంది. దీంట్లో పీఎన్‌బీఎస్, విక్టోరియా జూబ్లీ మ్యూజియం, మున్సిపల్ స్టేడియం, టిక్కిల్ రోడ్, బెంజ్ సర్కిల్, ఆటో నగర్, అశోక్ నగర్, కృష్ణ నగర్, కానూరు సెంటర్, తాడిగడప, పోరంకితో సహా 11 స్టేషన్లు ఉన్నాయి. విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టుకు సంబంధించి మొదటి దశ డీపీఆర్‌ను ప్రభుత్వం ఇటీవల ఆమోదించింది.మొదటి దశలో.. 1ఏ కారిడార్‌లో భాగంగా.. గన్నవరం నుంచి పండిట్ నెహ్రూ బస్టాండ్ వరకు నిర్మాణం చేపట్టనున్నారు. 1బీలో భాగంగా.. పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి పెనమలూరు వరకు నిర్మాణం చేపట్టనున్నారు. మొత్తం దూరం 38.40 కిలోమీటర్లు ఉంటుంది. దీనికి అంచనా వ్యయం రూ.11,009 కోట్లు ఉంది. ఇందులో భూసేకరణ ఖర్చు రూ.1,152 కోట్లు. ఈ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించనుంది. రెండో దశలో పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి అమరావతి.. రిజర్వాయర్ స్టేషన్ వరకు నిర్మాణం చేపట్టనున్నారు. మొత్తం దూరం 27.75 కిలోమీటర్లు ఉంటుంది. అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్‌ను ట్రాక్‌లో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. 2024-25 వార్షిక బడ్జెట్‌లో ఆ సంస్థకు రూ.50 కోట్లు కేటాయించింది. భూసేకరణ పనులకు ఈ నిధులు వినియోగించనున్నారు. కూటమి ప్రభుత్వం విజయవాడ, విశాఖలో మెట్రో రైల్ ప్రాజెక్టులకు అయ్యే మొత్తం ఖర్చును దశల వారీగా కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతోంది. చంద్రబాబు ప్రధాని మోదీకి లేఖ రాసి మెట్రో ప్రాజెక్టులకు సహకరించాలని కోరారు.

## వామన అవతారంలో రాముడు

భద్రాచలం, యదార్థవాది ప్రతినిధి, జనవరి 4: భద్రాచలంలోని రాములవారి ఆయంలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సీతారామచంద్ర స్వామివారు రోజుకో అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఐదో రోజైన శనివారం వామన అవతారంలో సీతారాములు దర్శనమిచ్చారు. మధ్యాహ్నం మహానివేదన అనంతరం తిరువీధి సేవ నిర్వహించారు. కోలాట నృత్యాలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో స్వామివారిని ఊరేగించారు. ఈ నేపథ్యంలో స్వామివారి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 9న గోదావరిలో తెప్పోత్సవం వైభవంగా నిర్వహించారు. జనవరి 10న వైకుంఠ ద్వారం ద్వారా సీతారామచంద్ర స్వామి దర్శనమిస్తారు. దీంతో ఈ నెల 10వ తేదీ వరకు ఆలయంలో నిత్య కల్యాణాలను అధికారులు నిలిపివేశారు. కాగా, నాలుగో రోజైన శుక్రవారం నరసింహావతారంలో రామయ్య దర్శనమిచ్చారు. తొలుత స్వామివారిని ఆలయంలో అలంకరించి ప్రత్యేక పూజలు చేసిన తర్వాత నిత్యకల్యాణ మండపానికి తీసుకొచ్చారు. అక్కడ పూజాధికాలు నిర్వహించిన అనంతరం వేద పండితులు స్వామివారికి వేద విన్నపాలు సమర్పించారు. తర్వాత మిథిలా స్టేడియానికి మేళతాళాల నడుమ ఊరేగింపుగా తీసుకొచ్చారు.

వరంగల్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 4: నిషేధిత మాంజా దారం విక్రయిస్తున్న వ్యాపారులపై వరంగల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు కొరడా ఝుళిపించా రు. చైనా మాంజాను విక్రయిస్తుండటం వల్ల పక్షులకే కాకుండా మనుషులకు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. అయినా నిబంధనలకు విరుద్ధంగా మాంజా అమ్ముతున్న వ్యాపారులపై పోలీసులు నిఘా పెట్టారు.వరంగల్ సెంట్రల్ జోన్ కాజీపేట పీఎస్ పరిధిలో శుక్రవారం పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. కాజీపేట విష్ణుపురి కాలనీలో గాలి పటాలు, చైనా మాంజా బిజినెస్ చేస్తున్న శనిగరపు అరవింద్, ఎండీ ఇస్సాక్, మంద శ్రీనాథ్, ఎండీ సాల్మన్ అనే నలుగురు వ్యాపారులను అరెస్ట్ చేశారు. వారి నుంచి మొత్తంగా రూ.2.30 లక్షల విలువైన 115 బండిళ్ల చైనా మాంజాను స్వాధీనం చేసుకున్నారు. నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న మాంజా దారం బండిళ్లను కాజీపేట పోలీసులకు అప్పగించారు.సంక్రాంతి పండుగ సమయంలో సరదాగా ఎగురవేసే గాలి పటాలు.. జనాల ప్రాణాలు తీస్తున్నాయి. సాధారణ దారాలకు బదులు మార్కెట్‌లో చైనా మాంజా లభిస్తుండటంతో చాలామంది దానినే ఉపయోగిస్తున్నారు. నైలాన్, సింథటిక్ దారానికి ప్లాస్టిక్ పొడి పూసి మాంజాను తయారు చేస్తున్నారు. గాలి పటాలను ఎగురవేసే సమయంలో ఇతరు ల పతంగుల దారాలను తెంపడం ఈ మాంజా దారంతో ఈజీ అవుతుంది. దీంతో చాలామంది ఈ చైనా మాంజానే వినియోగి ంచేందుకు ఇష్టపడుతున్నారు.కానీ దాని వల్ల జరుగుతున్న ప్రమాదాల గురించి మాత్రం ఆలోచించడం లేదు. పతంగి తెగిన తరువాత గాలిలో వేలాడుతున్న మాంజా రోడ్లపై వెళ్లే ప్రజలకు చుట్టుకుని గాయాల పాలవుతున్నారు. కొందరు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నాయి. దీంతో మాంజా అమ్మకాన్ని రాష్ట్రంలో నిషేధించారు. దిగుమతి చాలా వరకు ఆగిపోగా.. మాంజాకు ఉన్న డిమాండ్‌తో కొంతమంది ఇక్కడే ... వ్యక్తులు గాయపడ్డారు. గాయప డిన వారిలో పదేళ్ల బాలుడు కూడా ఉన్నాడు.రెండు రోజుల కిందట చంద్రుగొండ మండలం గుర్రాయిగూడెం గ్రామానికి చెందిన ఏరువ కృష్ణారావు.. తన ద్విచక్ర వాహనంపై కొత్తగూడెం వైపు వెళ్తున్నారు. మాంజా గొంతుకు చుట్టుకుని వాయునాళం 75 శాతం వరకు తెలిగిపోయింది. మరో చేతితో మాంజా దారాన్ని పట్టుకునే ప్రయత్నం చేయగా ఆ చేతి వేళ్లకు కూడా గాయాలై తీవ్ర రక్త స్రావమైంది. రెండు రోజుల కిందట షాద్‌నగర్‌కు చెందిన రంగనాథ్, తన భార్యతో కలిసి ముచ్చింతల్ వైపు నుంచి వస్తున్నారు. మాంజా కారణంగా రంగనాథ్ గొంతు కొంతమేర కోసుకుపోయింది. దాన్ని తొలగించే క్రమంలో రంగనాథ్ భార్య చేతులకు కూడా గాయాలు అయ్యాయి.రంగారెడ్డి జిల్లాలో గురువారం బైక్‌పై వెళ్తున్న భార్యాభర్తలకు మాంజా దారం చుట్టుకోవడంతో.. వాళ్లిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. ఇలా మాంజాతో తరచూ ప్రమాదాలు జరుగుతుండగా.. దానిని అరికట్టే విషయంలో అధికారులు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఖమ్మం, యదార్థవాది ప్రతినిధి, జనవరి 4: ఏరా చెల్లమ్మ... నీదేనా రా షాప్... ఏం రెడీ చేసావ్.... టీ చేశావా....ఇవ్వు ... వాహ్ భలే ఉంది రా చాయ్ అంటూ ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో టీ స్టాల్ ఏర్పాటు చేసిన మహిళను తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందించారు. ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన ఆ టీ స్టాల్ ను శనివారం మంత్రి పొంగులేటి, ఎంపీ రామసహాయం రఘు రాం రెడ్డి తో కలిసి ప్రారంభించారు. మహిళలు స్వశక్తి తో ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పేరుతో రుణాలు ఇప్పించి ప్రోత్సహిస్తుందని తెలిపారు.

# స్పెషల్ పార్టీ సిబ్బందికి టాక్టికల్ శిక్షణ కార్యక్రమం



గోదావరిఖని, : రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో స్పెషల్ పార్టీ సిబ్బందికి గ్రేహౌండ్స్ తరహా శిక్షణ కోసం ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమం కు రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ఐపీఎస్ ఐజి ముఖ్య అతిథులుగా హాజరు కాగా మొదట ఆర్ఎస్ఐ వెంకటేష్ ఆధ్వర్యంలో సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి అనంతరం మహిళ కమాండోస్ పూల బొకే అందించి సీపీ కి స్వాగతం పలికారు. సీపీ శిక్షణ కార్యక్రమం ను అధికారులతో కలిసి ప్రారంభించి శిక్షణ సిబ్బంది నీ ఉద్దేశించి ఈ సందర్భంగా మాట్లాడుతూ... గ్రేహౌండ్స్ సిబ్బంది వామపక్ష తీవ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు, నక్సలైట్ల ఏరివేతకు వారి శిక్షణ తరహాలో రామగుండం పోలీస్

**శరీరం దృడంగా ఉన్నప్పుడే ఆలోచన శక్తి మెరుగ్గా పని చేస్తుంది**

**పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్**

కమిషనరేట్ స్పెషల్ పార్టీ,సిబ్బందికి ఫిజికల్ ఫిట్‌నెస్, స్క్వాడ్ డ్రిల్, ఆర్మ్స్ డ్రిల్, ఆయుధ వినియోగం, కోల్ నా, జోల్ నా, పార్ట్స్ నేమ్స్, పార్ట్స్ పనితీరు, అడవుల్లో పోరాటంపై ప్రధానంగా బలగాలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఫీల్డ్ క్రాఫ్ట్, మ్యాప్ ఇంటర్ప్రిటేషన్, స్కిల్, మ్యాప్ రీడింగ్, నావిగేషన్, కమ్యూనికేషన్, టూల్స్, టాక్టికల్ మూవ్మెంట్, కూంబింగ్, ఇంటలిజెన్స్ నెట్వర్క్ అడవుల్లో సంచరిస్తూ మావోల కదలికలపై ఎప్పటికప్పుడు ప్రత్యేక దృష్టి సారించాలి అన్నారు. అవసరాన్ని బట్టి అనుసరించాల్సిన టాక్టికల్ ఆపరేషన్స్ వ్యూహం కోసం శిక్షణ ఇచ్చే విషయమై ఇందుకు ప్రత్యేక శిక్షణ, మెళకువలతో కూడిన శిక్షణ కార్యక్రమాన్ని రూపకల్పన చేసి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ఇట్టి శిక్షణ ను సద్వినియోగం చేసుకొని తెలియని విషయాలను శిక్షణ ఇచ్చే వారి వద్ద నుండి శ్రద్ధ అడిగి తెలుసుకోవాలని శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా శిక్షణ సమయంలో అన్ని విభాగాలలో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి రివార్డ్ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, ఏ ఆర్ ఏసీపీ లు ప్రతాప్, సుందర్ రావు, ఆర్ ఐ లు దామోదర్, శ్రీనివాస్, సంపత్, మల్లేశం, ఆర్ఎస్ ఐ లు, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## నవ్య బాలికల జూనియర్ కళాశాల లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాల- ముగ్గుల పోటీలు



జగిత్యాల జిల్లా జనవరి 4 (ప్రజా క్రాంతి : జగిత్యాల జిల్లా కేంద్రంలో నవ్య బాలికల జూనియర్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలలో భాగంగా విద్యార్థినులకు ముగ్గుల పోటీలు శనివారం ఘనంగా నిర్వహించారు.విద్యార్థినులు ముగ్గులను వివిధ రంగులతో వేసి,తెలుగు సంప్రదాయం ఉండేలా గొబ్బెమ్మలతో ముగ్గులను అలంకరించారు.పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేష్,ప్రిన్సిపల్ గాలిపెల్లి ఈశ్వర్ కుమార్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థినులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి సెపక్ తక్రా పోటీలకు విద్యా భారతి విద్యార్థి ఎంపిక



తాండూర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 4: ఈనెల 10 నుంచి 14 తారీకు వరకు జరగనున్న జాతీయస్థాయి సెపక్ తక్రా క్రీడా పోటీలకు మండల కేంద్రంలోని విద్యా భారతి పాఠశాల విద్యార్థిని శ్రీ స్ఫూర్తి కారుణ్య ఎన్నికైనట్లు పాఠశాల డైరెక్టర్ సురభి శరత్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో విద్యార్థి ని అభినందించి 5000 రూపాయల నగదు బహుమతిగా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థి తల్లితండ్రులు మల్లేష్, ప్రిన్సిపల్ సరోజిని, వ్యాయమ ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొని విద్యార్థిని అభినందించారు.

## ట్రోఫీ అవార్డు గెలుపొందిన ఇల్లందు సింగరేణి పాఠశాల



భద్రాద్రి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 4: జాతీయస్థాయిలో సైన్స్ ఎగ్జిబిషన్ బాల శాస్త్రవేత్త ట్రోఫీ సాధించిన ఇల్లందు ఏరియా సింగరేణి పాఠశాల టి.వరుణ్ కోమల్ గై టీచర్ విష్ణు ప్రియ ఆధ్వర్యంలో స్మార్ట్ అగ్రికల్చర్ రోబో తో విత్తనాలు నాటడం నేల సడను చేసి నేలకు అవసరమైన ఫెర్టిలైజర్ పిచికారి నెల తేమ శాతం గుర్తించి నీటి సాగుబడి తెలుసుకోవడం ఈయంత్రము మూడు వ్యవసాయ పద్ధతుల్ని ఉపయోగించుకోవటానికి నూతన వ్యవసాయ పద్ధతులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం తో ఉపయోగపడే వ్యవసాయ ఉత్పత్తి అవసరమైన సాంకేతిక టెక్నాలజీని రూపొందించి ఆవిష్కరించారు జిల్లా రాష్ట్ర దేశస్థాయిలో జరిగిన జాతీయ స్థాయికి జిల్లా సైన్స్ ఆఫీసర్ చలపతి రావు ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి ఆర్ వి వి పి సోనిపట్ హరియణ రాష్ట్రం లో 26 డిసెంబర్ 2024 నుంచి 31 డిసెంబర్ 2024 వరకు జాతీయ స్పోర్ట్స్ యూనివర్సిటీ రాయ్ అవరణంలో సింగరేణి పాఠశాల ఇల్లందు నుండి ప్రదర్శనలో పాల్గొని ప్రదర్శన ప్రతిభ పత్రము నూతన బాల శాస్త్రవేత్తగా సైన్స్ ఎగ్జిబిషన్ ట్రోఫీ అవార్డుతో సర్టిఫికెట్ ట్రాక్ షూట్ వాటర్ ఫ్లాస్కో బహుమతులు పొందిన టి. వరుణ్ కోమల్ ను, దినికి ప్రోత్సాహం ఇచ్చిన అటల్ థింకర్ ల్యాబ్ ఇంచార్జి గైడ్ టీచరూగా వ్యవహరించిన ఎం విష్ణు ప్రియ ని జాతీయ సైన్స్ ప్రదర్శన క్యాంపు కార్యక్రమానికి ఎస్కార్ట్ గా వెళ్లిన పి శ్రీనివాసరావుని ఇల్లందు ఏరియా జిఎం వీసం. కృష్ణయ్య అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జి వి మోహన్ రావు ప్రధానోపాధ్యాయులు బొల్లిపో శ్రీనివాసరావు సీనియర్ ఉపాధ్యాయులు బొద్దుల శ్రీనివాసరావు ప్రాజెక్టు గైడ్ టీచర్ విష్ణు ప్రియ, కో గైడ్ టీచర్ ధనలక్ష్మి, ఎస్కార్ట్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి

- **గురుకులాలలో పిల్లలకు అందించే ఆహార నాణ్యత పై తనిఖీలు నిర్వహించాలి**
- **రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు**
- **జిల్లా హెడ్ క్వార్టర్ లో పిల్లలచే రోడ్డు భద్రతా ప్రమాణాల పై భారీ ర్యాలీ**
- **రావాణా, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**






పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 4: రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించా లని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్డు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత వారోత్సవా ల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, డి.వేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని నేడు రోడ్డు భద్రతా వారోత్సవం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ విస్తృతంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమా లు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల పై వేడుకలను ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రోడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే ప్రతి జిల్లా , మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ఆర్%ం బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రోడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రోడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు. భారీ తుఫాన్లు, వరదలు, తదితర వాటి వల్ల పోయే ప్రాణాల కంటే ప్రమాదంలో అధికంగా ప్రాణాలు కోల్పోతున్నామని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. రోడ్డు భద్రతా ప్రమాణాలను పిల్లల సిలబస్ లో కూడా పెట్టేలా చూస్తామని అన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించని వారి లైసెన్స్ రద్దు చేసే భవిష్యత్తులో జారీ చేసేందుకు వీలు లేకుండా సాఫ్ట్వేర్ రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నామని, ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రవాణా శాఖ అధికారులు రోడ్డు భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలలో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహార నాణ్యతను కలెక్టర్లు , ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, ఆహార సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని , నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు. ప్రతి పాఠశాల పరిసరాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చిన్నతనం నుంచి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై లోకల్ ఎఫ్ఎం రేడియో, కేబుల్ చానల్స్ లో టెలికాస్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. రోడ్డు భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో డిసిపి ఎం.చేతన,రవాణా శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మునిగాల పద్మ జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

నర్సంపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 4: మునిగాల పద్మ జ్ఞాపకార్థంగా నర్సంపేట మున్సిపల్ పరిధిలోని సర్వాపురంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ 2025 సీజన్ 1 సంబంధించిన క్రీడలు ఏర్పాటు చేశారు. ఈ క్రీడల్లో 24 జట్లులు పాల్గొంటున్నట్లు తెలిపారు.శనివారం ఆమె భర్త మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్ రెడ్డి క్రీడలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, క్రికెట్ క్రీడల నిర్వాహకులు బి, ఆర్, ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గద్దం శ్రీనివాస్, శీలం భాను ప్రసాద్, మునిగాల రాజు రెడ్డి, న్యాయవాది పుట్టపాక రవి, మల్లికార్జున్ కొంకీస ముఖేష్, విగ్నేష్ యువ యూత్ సభ్యులు సర్వపురం నర్సంపేట పట్టణ క్రీడాకారులు అభిమానులు పాల్గొన్నారు.

## ఖైరతాబాద్ జోన్ లో పలు శంకుస్థాపనలు చేసిన మేయర్

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 4: ఖైరతాబాద్ జోన్ లో 345 కోట్ల రూపాయల విలువైన పలు పనులకు జీహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ శనివారం శంకుస్థాపన చేశారు. సి సి రోడ్డు, జంక్షన్ల అభివృద్ధి,సుందరీకరణ, ఓపెన్ ఎయిర్ థియేటర్ పనులకు మేయర్ శ్రీకారం చుట్టారు. బంజారా హిల్స్ రోడ్డు నెంబర్ 10 లో 2 కోట్ల 88 లక్షల వ్యయం తో చేపట్టే 2 సి సి రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, సెంట్రల్ జోన్ కమిషనర్ అను రాగ్ జయంతి, డి సి ప్రశాంతి , కార్పొరేటర్ మన్నె కవిత తదితరులు పాల్గొన్నారు.

**-భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 6 వికెట్లకు 141 పరుగులు**

**-తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ 181 ఆలౌట్**

**-రాణించిన సిరాజ్, ప్రసిధ్ కృష్ణ**



ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఐదో టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లోనూ టీమిండియా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. మరోసారి రిషభ్ పంత్(33 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సలతో 61) విధ్వంసకర హాఫ్ సెంచరీతో టీమిండియాను ఆదుకున్నాడు. పంత్ మినహా మరే బ్యాటర్ కూడా చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు. దాంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 32 ఓవర్లలో 6 వికెట్లకు 141 పరుగులు చేసింది. క్రీజులో రవీంద్ర జడేజా(8 బ్యాటింగ్)తో పాటు వాషింగ్టన్ సుందర్(6 బ్యాటింగ్) ఉన్నారు. ఆసీస్ బౌలర్లలో స్కాట్ బోలాండ్(4/42) నాలుగు వికెట్లతో భారత పతనాన్ని శాసించగా.. ప్యాట్ కమిన్స్ , బ్యూ వెబ్‌స్టర్ తలో వికెట్ తీసారు. ప్రస్తుతం భారత్ ఆధిక్యం 145 పరుగులకు చేరింది. ఆసీస్ ముందు 250 ప్లస్ టార్గెట్ పెడితే భారత్ ఈ మ్యాచ్‌లో విజయం సాధిస్తుంది. లేదంటే మరో ఘోర పరాజయం తప్పదు. 4 పరుగుల స్వల్ప ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్‌కు యశస్వి జైస్వాల్ అదిరిపోయే ఆరంభాన్ని అందించాడు. మిచెల్ స్టార్క్ వేసిన తొలి ఓవర్‌లోనే నాలుగు బౌండరీలతో దూకుడు కనబర్చాడు. కేఎల్ రాహుల్ కూడా తనదైన శైలిలో బ్యాటింగ్ చేయడంతో వేగంగా పరుగులు వచ్చాయి. క్రీజులో సెట్ అయిన ఈ జోడీని విడదీసేందుకు కమిన్స్.. స్కాట్ బోలాండ్‌ను రంగంలోకి దింపాడు. అతను అద్భుతమైన బౌలింగ్‌తో వరుస ఓవర్లలో కేఎల్ రాహుల్(13), యశస్వి జైస్వాల్(22)లను క్లీన్ బౌల్డ్ చేశాడు. దాంతో తొలి వికెట్‌కు నమోదైన 42 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది.క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ(6) మరోసారి ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ డెలివరీకి వెనుదిరిగాడు. కోహ్లీ ఔటైన అనంతరం క్రీజులోకి వచ్చిన పంత్.. తొలి బంతినే సిక్సర్‌గా తరలించాడు. ధాటిగా ఆడే క్రమంలో శుభ్‌మన్ గిల్(13) వెబ్‌స్టర్ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. గిల్ ఔటైనా.. జడేజా సాయంతో పంత్ చెలరేగాడు. వరుస బౌండరీలతో పాటు భారీ సిక్సర్లతో ఆసీస్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. పంత్ విధ్వంసకర బ్యాటింగ్‌తో టీమిండియా స్కోర్ బోర్డ్ వేగంగా పరుగెత్తింది. ఈ క్రమంలో స్టార్క్ బౌలింగ్‌లో భారీ సిక్స్ బాదిన పంత్ 29 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆ తర్వాత కూడా అతను అదే జోరు కనబర్చాడు. ప్రమాదకరంగా మారిన పంత్‌ను ఔట్ చేసేందుకు కమిన్సే రంగంలోకి దిగాడు. ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ డెలివరీతో బోల్తా కొట్టించాడు. దాంతో ఐదో వికెట్‌కు నమోదైన 46 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి వచ్చిన నితీష్ కుమార్ రెడ్డి(4) మరోసారి నిరాశపర్చాడు. సుందర్‌తో కలిసి జడేజా మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడాడు. అంతకుముందు 9/1 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను కొనసాగించిన ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 181 పరుగులకు ఆలౌటైంది. బ్యూ వెబ్‌స్టర్(105 బంతుల్లో 5 ఫోర్లతో 57) హాఫ్ సెంచరీతో రాణించగా.. స్టీవ్ స్మిత్(57 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 33) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. భారత బౌలర్లలో మహమ్మద్ సిరాజ్(3/51), ప్రసిధ్ కృష్ణ(3/42)లతో పాటు జస్‌ప్రీత్ బుమ్రా(2/33), నితీష్ కుమార్ రెడ్డి(2/32) రెండేసి వికెట్లు పడగొట్టారు. గాయంతో బుమ్రా మధ్యలోనే వెనుదిరిగినా.. సిరాజ్, ప్రసిధ్ అద్భుత ప్రదర్శన కనబర్చారు. అయితే కెప్టెన్ జస్ప్రీత్ బుమ్రా గాయం కారణంగా మైదానాన్ని వీడడంతో టీమ్ ఇండియా శిబిరంతో పాటు అభిమానుల్లో ఆందోళన నెలకొంది. బుమ్రా తీవ్రంగా గాయపడ్డాడని, అందుకే అత్యవసరంగా మైదానాన్ని ప్రచారం జరుగుతోంది. దీనికి సంబంధించి ఓ పెద్ద అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఇప్పటివరకు జస్ప్రీత్ బుమ్రా అత్యధిక వికెట్లు పడగొట్టాడు. ఈ సిరీస్‌లోని ప్రతి ఇన్నింగ్స్‌లో బుమ్రా తన బౌలింగ్‌తో తనదైన ముద్ర వేశాడు. అలాగే కీలక సమయంలో పరుగులు చేసి టీమిండియా బ్యాటింగ్ కు అండగా నిలిచాడు. అయితే సిడ్నీ టెస్ట్ మ్యాచ్ రెండో రోజు బుమ్రా 10 ఓవర్లు బౌలింగ్ చేసి 1 వికెట్ తీశాడు. అయితే ఆ తర్వాత బాధతో మైదానం వీడాల్సి వచ్చింది. మూడో రోజు బుమ్రా ఆడడంపై ఫాస్ట్ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ అప్డేట్ ఇచ్చాడు. బుమ్రా వెన్ను సమస్యతో బాధపడుతున్నాడని, వైద్య బృందం అతనిని పరిశీలిస్తోందన్నాడు. ఇదిలా ఉంటే బుమ్రా మూడో రోజు ఆడతాడా లేదా? క్రికెట్ అభిమానులకు ఇదే ప్రశ్న. అయితే దీనికి సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి సమాచారం అందలేదు. మూడో రోజు ఉదయమే దీనికి సంబంధించి నిర్ణయం తీసుకుంటామని టీమిండియా మేనేజ్‌మెంట్ తెలిపింది. కాగా బీజీటీ సిరీస్‌లో టీమిండియా 1-2తో వెనుకంజలో ఉంది. అందువల్ల సిరీస్ సమం కావాలంటే టీమ్‌ఇండియా ఐదో మ్యాచ్‌లో గెలవడం తప్పనిసరి. అందుకే అందరి దృష్టి బుమ్రాపైనే ఉంది.



సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో ఆస్ట్రేలియాతో జరుగుతోన్న ఐదో టెస్టులో రిషబ్ పంత్ తుఫాన్ హాఫ్ సెంచరీతో చెలరేగాడు. సిడ్నీ టెస్ట్‌లో భారత ఆటగాడు చేసిన రెండో ఫాస్టెస్ట్ టెస్ట్ హాఫ్ సెంచరీని నమోదు చేశాడు. 14వ ఓవర్ తొలి బంతికి విరాట్ కోహ్లీని ఔట్ చేసిన స్కాట్ బోలాండ్.. రెండో బంతిని లెంగ్త్‌లో వేసాడు. పంత్ ఏ మాత్రం ఆలోచించకుండా మిడాన్ మీదుగా సిక్సర్ తరలించాడు. ఈ షాట్‌కు బోలాండ్‌తో పాటు ఆసీస్ ఆటగాళ్లు, కామెంటేటర్లు అవాక్కయ్యారు. 'అద్భుతం.. వాటే ప్లేయర్. ఏ గుండెరా అది'అంటూ కామెంటేటర్లు తమ వ్యాఖ్యానంతో పంత్‌ను ప్రశంసించారు. ప్రస్తుతం ఈ షాట్‌కు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. విరాట్ కోహ్లీ ఔటయ్యాడనే భయం లేకుండా పంత్ దూకుడుగా ఆడటం చూసి అవాక్కవుతున్నారు.వెబ్‌స్టర్ వేసిన 18వ ఓవర్‌లో హ్యాట్రిక్ బౌండరీలు సాధించిన పంత్.. అతని మరుసటి ఓవర్‌లో ఓ భారీ సిక్సర్‌తో బౌండరీ బాదాడు. మిచెల్ స్టార్క్ వేసిన 22వ ఓవర్‌లో వరుసగా రెండు సిక్స్‌లు బాదిన పంత్ 29 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో 98 బంతులాడి 40 పరుగులే చేసిన పంత్.. తాజా ఇన్నింగ్స్‌లో మాత్రం మరో లెవెల్‌లో బ్యాటింగ్ చేస్తున్నాడు. పంత్ బ్యాటింగ్ చూస్తుంటే.. తనదైన శైలిలో ఆడుతానని టీమిండియా మేనేజ్‌మెంట్ నుంచి పర్మీషన్ తెచ్చుకున్నట్లు అనిపిస్తోంది. పంత్ కేవలం 29 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సర్ల సహాయంతో తన హాఫ్ సెంచరీని పూర్తి చేశాడు. గతంలో 2022లో శ్రీలంకపై 28 బంతుల్లో రిషబ్ పంత్ హాఫ్ సెంచరీ పూర్తి చేసిన సంగతి తెలిసిందే. ఇది ఆస్ట్రేలియాలో విజిటింగ్ బ్యాటర్ చేసిన అత్యంత వేగవంతమైన అర్ధశతకంగా నిలిచింది. ఇంగ్లండ్‌కు చెందిన జాన్ బ్రౌన్ (1895), రాయ్ ఫ్రెడరిక్స్ (1975) లు గతంలో 33 బంతుల్లో ఈ రికార్డును కలిగి ఉన్నారు. వికెట్ కీపర్ కం బ్యాటర్ రిషబ్ పంత్ ఆసీస్ బౌలర్ స్కాట్ బోలాండ్ బౌలింగ్‌లో సిక్సర్‌తో తన ఇన్నింగ్స్‌ను ప్రారంభించాడు. ఇదే క్రమంలో వచ్చిన ప్రతీ బంతిపై ప్రతాపం చూపించిన రిషబ్ పంత్.. తుఫాన్ ఇన్నింగ్స్‌తో చెలరేగిపోయాడు.

# రిటైర్మెంట్ ఆలోచనే లేదు

**నన్నెవ్వరూ తప్పించలేదు**

**టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ వివరణ**




ఆస్ట్రేలియాతో ఐదో టెస్ట్‌కు దూరంగా ఉండటంపై టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ స్పందించాడు. తనను ఎవరూ తుది జట్టు నుంచి తప్పించలేదని, తానే స్వయంగా తప్పుకున్నానని స్పష్టం చేశాడు. రిటైర్మెంట్ ఆలోచనే లేదన్నాడు. ల్యాప్ టాప్ ఉన్న బయటి వ్యక్తులు, కామెంటేటర్లు తన రిటైర్మెంట్‌ను నిర్ణయించలేరన్నాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా సిడ్నీ వేదికగా శుక్రవారం ప్రారంభమైన ఐదో టెస్ట్ నుంచి రోహిత్ శర్మ తప్పుకున్న విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌కు కెప్టెన్‌గా ఉన్న రోహిత్ శర్మ తప్పుకోవడంతో అతని కెరీర్ ముగిసిందని, రిటైర్మెంట్ ప్రకటించేందుకు సిద్దమయ్యాడనే వార్తలు వచ్చాయి. రెండో రోజు ఆటలో భాగంగా రోహిత్ శర్మ.. అధికారిక బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడాడు. ఈ సందర్భంగా తన రిటైర్మెంట్ గురించి జరుగుతున్న ప్రచారాన్ని ఖండించాడు. 'ఈ మ్యాచ్‌కు దూరమైనంత మాత్రానా రిటైర్మెంట్ ప్రకటిస్తానని కాదు. సుదీర్ఘ ఫార్మాట్‌కు దూరంగా ఉండాలనుకోవడం లేదు. కానీ బ్యాట్‌తో పరుగులు చేయలేకపోతున్నాను. అందుకే ఈ మ్యాచ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నాను. నేను పరుగులు చేయడానికి మరో 2 నెలలా? లేదా 5 నెలలా? సమయం పడుతుందా? అని గ్యారెంటీ ఇవ్వలేను.నేను ఇప్పటికే చాలా క్రికెట్ చూశాను. ప్రతి నిమిషం, ప్రతి సెకను, రోజువారీ జీవితంలో మార్పు ఉంటుంది. పరిస్థితులు ఎప్పుడూ ఒకేలా ఉండవని నేను నమ్ముతాను. కానీ అదే సమయంలో నేను కూడా వాస్తవికంగా ఉండాలి. కామెంటరీ బాక్స్‌లో కూర్చున్న వ్యక్తులు లేదా ల్యాప్‌టాప్‌లో కథనాలు రాసేవారు నా జీవితం ఎలా సాగుతుందో నిర్ణయించలేరు. నేను సుదీర్ఘకాలంగా క్రికెట్ ఆడుతున్నాను. నేను ఎప్పుడూ ఆడుతాను, ఎప్పుడు కెప్టెన్‌గా ఉంటాను, ఎప్పుడు తప్పుకుంటాను అనే విషయాన్ని ఎవరూ నిర్ణయించలేరు. నాకు కాస్త తెలివి ఉంది. పరిణితి కలిగిన వ్యక్తిని. ఇద్దరు పిల్లల తండ్రిని. నాకు బుర్ర ఉంది. నా జీవితంలో ఏం కావాలో నాకు తెలుసు.'అని రోహిత్ విమర్శకులపై అసహనం వ్యక్తం చేశాడు. ఇక సిడ్నీ టెస్ట్ నుంచి విశ్రాంతి ఇచ్చారా? తప్పించారా? మీరే తప్పుకున్నారా? అని హోస్ట్ ప్రశ్నించగా.. ఈ మూడు కాదని రోహిత్ బదులిచ్చాడు. తనని ఎవరూ తప్పించలేదని, తానే తప్పుకున్నానని తెలిపాడు. 'ఈ మూడు కాదు. నేనే తప్పుకున్నాను. సెలెక్టర్లు, కోచ్‌లకు నేనే సమాచారమిచ్చాను. నా బ్యాట్ నుంచి పరుగులు రావడం లేదు. ఈ మ్యాచ్‌కు నేను దూరంగా ఉంటానని చెప్పాను. ఇది చాలా ముఖ్యమైన మ్యాచ్. నేను ఫామ్‌లో లేను. మనకు ఫామ్‌లో ఉన్న ఆటగాడు అవసరం. బ్యాటింగ్ ఆర్డర్ గొప్ప ఫామ్‌లో లేదు. కాబట్టి నేను తప్పుకోవడమే ఉత్తమమని కోచ్, సెలెక్టర్లకు వివరించాను.'అని రోహిత్ శర్మ తెలిపాడు.

# రెండో ఇన్నింగ్స్‌లోనూ కోహ్లీ విఫలం

ఆస్ట్రేలియా పర్యటనను టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ పేలవ ప్రదర్శనతో ముగించాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా సిడ్నీ వేదికగా జరుగుతున్న ఆఖరి టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లోనూ కోహ్లీ విఫలమయ్యాడు. 12 బంతులాడి ఓ బౌండరీ సాయంతో 6 పరుగులు మాత్రమే చేశాడు. మరోసారి ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ డెలివరీకే వెనుదిరిగాడు. ఈ సిరీస్‌లో కోహ్లీ మొత్తం 9 ఇన్నింగ్స్‌లు ఆడగా.. 8 సార్లు ఔటయ్యాడు. ఒకసారి అజేయ శతకంతో నిలిచాడు. ఈ 8 సార్లు ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ డెలివరీలకే పెవిలియన్ చేరాడు. స్కాట్ బోలాండ్ వేసిన 14వ ఓవర్‌లో స్మిత్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లోనూ స్కాట్ బోలాండ్ బౌలింగ్‌లోనే కోహ్లీ ఔటయ్యాడు. తాజా ఇన్నింగ్స్‌లో బౌండరీతో టచ్‌లోకి వచ్చినట్లు కనిపించిన కోహ్లీ.. మరోసారి తన బలహీనతకే వెనుదిరిగాడు. ఔటైన అనంతరం గట్టిగా అరుస్తూ తనపై తానే అసంతృప్తి వ్యక్తం చేశాడు. అతని సతీమణి అనుష్క శర్మ సైతం తీవ్ర అసంతృప్తికి గురైంది. ప్రస్తుతం కోహ్లీ వికెట్‌కు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఈ సిరీస్‌లో పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో సెంచరీ సాధించిన కోహ్లీ.. ఆ తర్వాత ఒక్క ఇన్నింగ్స్‌లోనూ మెరుగైన ప్రదర్శన చేయలేదు. ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ డెలివరీలు అతన్ని తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయి. పింక్ బాల్ టెస్ట్‌లో 7, 11 పరుగులు చేసిన కోహ్లీ.. బ్రిస్బేన్‌లో 3 పరుగులకే ఔటయ్యాడు.

# సిడ్నీలో చరిత్ర సృష్టించిన బుమ్రా..



ఆస్ట్రేలియాలో టెస్టు సిరీస్‌లో అత్యధిక వికెట్లు తీసిన బుమ్రా టీం ఇండియా వెటరన్ ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా ఆస్ట్రేలియాలో నిరంతరం విధ్వంసం సృష్టిస్తున్నాడు. ఆస్ట్రేలియా గడ్డపై రికార్డుల మీద రికార్డులు బద్దలు కొట్టిన బుమ్రా మరో రికార్డు సృష్టించాడు. ఆస్ట్రేలియాలో టెస్టు సిరీస్‌లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్‌గా జస్ప్రీత్ బుమ్రా నిలిచాడు. ఈ విషయంలో మాజీ స్పిన్నర్ బిషన్ సింగ్ బేడీని ఓడించాడు. సిడ్నీ టెస్టులో మార్నస్ లాబుస్‌చాగ్నేను ఔట్ చేసిన వెంటనే బుమ్రా పేరిట ఈ పెద్ద ఘనత నమోదైంది. ఆస్ట్రేలియాలో ఏ టెస్టు సిరీస్‌లోనైనా అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా జస్ప్రీత్ బుమ్రా నిలిచాడు. ప్రస్తుతం జరుగుతున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో బుమ్రా 32 వికెట్లు పడగొట్టాడు. 32వ వికెట్‌గా మార్నస్ లాబుస్చాగ్నే అతడికి బలి అయ్యాడు. లాబుషాగ్నే వికెట్ తీసిన వెంటనే బుమ్రా చరిత్ర సృష్టించాడు. అంతకుముందు, సిడ్నీ టెస్టు తొలి రోజు ఉస్మాన్ ఖవాజా వికెట్‌ను బుమ్రా తీయగా, అతను బిషన్ సింగ్ బేడీ రికార్డును సమం చేశాడు. బుమ్రా కంటే ముందు ఆస్ట్రేలియాలో టెస్టు సిరీస్‌లో అత్యధిక వికెట్లు తీసిన రికార్డు దివంగత స్పిన్నర్ బిషన్ సింగ్ బేడీ పేరిట ఉంది. అతను 1977-78 ఆస్ట్రేలియా పర్యటనలో మొత్తం సిరీస్‌లో 31 వికెట్లు తీశాడు. సిడ్నీ వేదికగా జరుగుతున్న సిరీస్‌లోని చివరి టెస్టులో ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో బుమ్రా ఈ రికార్డును బద్దలు కొట్టాడు.

# తొలి ఓవర్‌లో అత్యధిక పరుగులు.. చరిత్ర సృష్టించిన యశస్వి జైస్వాల్



టీమిండియా యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ చరిత్ర సృష్టించాడు. టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే తొలి ఓవర్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా నిలిచాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో సిడ్నీ వేదికగా జరుగుతున్న ఐదో టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ ఈ ఫీట్ సాధించాడు. మిచెల్ స్టార్క్ వేసిన తొలి ఓవర్‌లో యశస్వి జైస్వాల్ 4 బౌండరీలు బాది 16 పరుగులు పిండుకున్నాడు. టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లో భారత బ్యాటర్ చేసిన అత్యధిక పరుగులు ఇవే. ఈ క్రమంలోనే అతను వీరేంద్ర సెహ్వాగ్, రోహిత్ శర్మల రికార్డ్‌ను అధిగమించాడు. 2005లో కోల్‌కతా టెస్ట్‌లో సెహ్వాగ్ తొలి ఓవర్‌లో 13 పరుగులు చేశాడు. 2023లో నాగ్‌పూర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో కమిన్స్ వేసిన తొలి ఓవర్‌లో రోహిత్ 13 పరుగులే చేసి సెహ్వాగ్ రికార్డ్ సమం చేశాడు. తాజా మ్యాచ్‌లో యశస్వి ఈ ఇద్దర్నీ అధిగమించాడు. స్టార్క్ వేసిన తొలి బంతిని డాట్ చేసిన యశస్వి జైస్వాల్.. షార్ట్ పిచ్‌గా వచ్చిన రెండో బంతిని స్లిప్ కార్డన్ మీదుగా బౌండరీ తరలించాడు. మూడో బంతిని కూడా స్టార్క్ బౌన్సర్‌గా సంధించగా.. జైస్వాల్ బౌండరీ కొట్టాడు. నాలుగో బంతిని లేట్ కట్‌తో బౌండరీగా తరలించాడు. హ్యాట్రిక్ బౌండరీల తర్వాత డాట్ బాల్ ఆడిన యశస్వి.. చివరి బంతిని కూడా బౌండరీ కొట్టి 16 పరుగులు పిండుకున్నాడు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. యితే ఈ జోరును యశస్వి జైస్వాల్(22) ఎక్కువ సేపు కొనసాగించలేకపోయాడు. స్కాట్ బోలాండ్ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్‌గా వెనుదిరిగాడు. కేఎల్ రాహుల్‌తో కలిసి యశస్వి జైస్వాల్ తొలి వికెట్‌కు 42 పరుగులు జోడించాడు. కేఎల్ రాహుల్(13), శుభ్‌మన్ గిల్(13), విరాట్ కోహ్లీ(6), దారుణంగా విఫలమవ్వగా.. రిషభ్ పంత్(33 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సలతో 61) విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు.

# శ్రీవారిని దర్శించుకున్న జాన్వీకపూర్

## లడ్డూ తింటున్న ఫోటోలు వైరల్



అలనాటి అందాల తార శ్రీదేవి తనయ, బాలీవుడ్ నటి జాన్వీ కపూర్‌కు దైవభక్తి ఎక్కువన్న విషయం తెలిసిందే. ఖాళీ సమయం దొరుకుతే చాలు తిరుమలలో వాలిపోతుంటుంది. ముఖ్యంగా పుట్టినరోజు, సినిమా రిలీజ్‌లు, పండుగలు వంటి ప్రత్యేక సందర్భాల్లో వెంకన్న ఆశీస్సుల కోసం తిరుమల కొండకు వెళుతుంటుంది. స్నేహితులు, బంధువులతో కలిసి ఏడుకొండలవాడిని దర్శించుకుంటుంది. తాజాగా ఇవాళ కూడా జాన్వీ వెంకన్నను దర్శించుకుంది. కొత్త ఏడాది సందర్భంగా స్నేహితుడు శిఖర్ పహారియాతో కలిసి శనివారం ఉదయం వీఐపీ విరామ దర్శన సమయంలో శ్రీవారి సేవలో పాల్గొంది. ఆలయానికి చేరుకున్న జాన్వీ కపూర్‌కు తితిదే అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామివారి దర్శనం సందర్భంగా జాన్వీ కపూర్ సంప్రదాయ లంగాఓనీలో ఎంతో అందంగా కనిపించింది. తిరుమల విజిట్‌కు సంబంధించిన ఫొటోలను జాన్వీ తన ఇన్‌స్టా ఖాతాలో షేర్ చేసింది. అందులో తిరుమల లడ్డూను తింటున్న ఫొటో ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి.

# హృతిక్ సినిమాలో జూనియర్ ఎన్టీఆర్..!





ఎన్టీఆర్ ప్రస్తుతం బాలీవుడ్‌లో 'వార్ 2' చేస్తున్న విషయం తెలిసిందే. హృతిక్ రోషన్‌తో కలిసి ఆయన నటిస్తున్న ఈ చిత్రాన్ని అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో యష్‌రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తున్నది. ఇదిలావుంటే.. ఈ సినిమాపై బీటౌన్‌లో ఆసక్తికరమైన ఓ వార్త చక్కర్లు కొడుతున్నది. వివరాల్లోకెళ్తే.. ఈ సినిమాలో తారక్ ద్విపాత్రాభినయం చేస్తున్నారట. ఎన్టీఆర్ రెండు పాత్రలూ ఒకదానితో ఒకటి పోరాడతాయని తెలుస్తున్నది. ఈ కథలో ఇదే హైలైట్ అని సమాచారం. కథ రీత్యా ఇందులో హృతిక్ కంటే ఎన్టీఆర్‌కే ఎక్కువ ప్రాధానత్య ఉంటుందని బాలీవుడ్ కోడై కూస్తున్నది. అయితే.. బాలీవుడ్ సంస్థ నిర్మిస్తున్న ఈ సినిమాలో తమ హీరోని తక్కువ చేసుకోవడం జరిగే పనికాదని, అలాగని తెలుగు రాష్ట్రాల్లో తారక్ వల్ల వచ్చే భారీ బిజినెస్‌ని కూడా తక్కువ అంచనా వేయకూడదని బాలీవుడ్ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఇందులో నిజానిజాలు తెలియాలంటే ఈ ఏడాది ఆగస్ట్ 14 దాకా ఆగాల్సిందే.

# నాకు మీ సపోర్టు కావాలి



టాలీవుడ్ అగ్ర నిర్మాత నాగవంశీ అభిమానులను ఉద్దేశించి ఆసక్తికర పోస్ట్ పెట్టాడు. ఇది మన అందరి సినిమా. నాకు మీ అందరి సపోర్ట్ చాలా అవసరం ఎక్స్ వేదికగా అభిమానులను రిక్వెస్ట్ చేస్తున్నాడు. వివరాల్లోకి వెళితే.. ఆయన నిర్మాణంలో వస్తున్న తాజా చిత్రం డాకు మహారాజ్ . నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. వాల్తేరు వీరయ్యతో 2023లో బ్లాక్ బస్టర్ అందుకున్న బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అయితే ఈ సినిమా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే వరుస ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రబృందం. ఇదిలావుంటే ఈ సినిమాలోని దబిడి దిబిడి సాంగ్‌పై నెట్టింటా ట్రోల్స్ వస్తున్న విషయం తెలిసిందే. దీంతో మూవీపై కూడా నెగిటివ్ ట్రెండ్ చేస్తున్నారు నెటిజన్లు. మరోవైపు ఎన్టీఆర్ ఫ్యాన్స్ కూడా ఈ సినిమాపై ఆసక్తి చూపించట్లేదు. ఇప్పటికే నందమూరి ఫ్యామిలీలో ఉన్న గొడవలతో బాలకృష్ణ, తారక్ దూరంగా ఉంటూ వస్తున్నారు. రీసెంట్‌గా దేవర సినిమా అప్పుడు కూడా బాలకృష్ణ ఎటువంటి రెస్పాన్స్ ఇవ్వకపోవడంతో ఈ వివాదం మరింత ముదిరింది. దీంతో బాలకృష్ణ డాకు మాహారాజ్‌ని టార్గెట్ చేస్తున్నారు తారక్ ఫ్యాన్స్. అయితే ఈ వివాదం ముదురుతున్న నేపథ్యంలో మూవీకి సంబంధించి ఆసక్తికర పోస్ట్ పెట్టాడు నిర్మాత నాగ వంశీ. ఇది మన అందరి సినిమా. నాకు మీ అందరి సపోర్ట్ చాలా అవసరం. అందరం ప్రశాంతంగా ఉండి మన సినిమా అతి పెద్ద బ్లాక్ బస్టర్ సక్సెస్ అవ్వటానికి ప్రయత్నిద్దాం. ప్రేమతో మీ నాగవంశీ అంటూ రాసుకోచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన ట్విట్ వైరల్‌గా మారింది.

## ఆ దర్శకుడితో అల్లుఅర్జున్..?

పుష్ప-2'తో బాక్సాఫీస్ రికార్డులన్నింటినీ చెడుగుడు ఆడేశాడు బన్నీ. త్రివిక్రమ్‌తో చేయబోయే ఆయన నెక్ట్స్ సినిమాపై అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి. ఈ ఏడాది మిడిల్‌లో ఈ సినిమా మొదలు కానున్నదని చిత్ర నిర్మాత సూర్యదేవర నాగవంశీ ప్రకటించారు. ఇదిలావుంటే.. ఈ సినిమా తర్వాత మరో సినిమాను కూడా ఓకే చేసే పనిలో ఉన్నారు అల్లు అర్జున్. ఇటీవలే దర్శకుడు కొరటాల శివ.. బన్నీని కలిసి ఓ కథ వినిపించారని విశ్వసనీయ సమాచారం. త్రివిక్రమ్‌తో చేయబోయే సినిమా వచ్చే ఏడాది చివర్లో విడుదల అంటున్నారు. ఇక కొరటాలకు 'దేవర-2' ఉండనే ఉంది. ఈ రెండు సినిమాలు పూర్తవ్వగానే ఈ నయా ప్రాజెక్ట్ పట్టాలెక్కుతుందని సమాచారం. మరి బన్నీ కోసం కొరటాల ఎలాంటి కథను తయారు చేశారో, ఈ సినిమా నిర్మించేదెవరో.. తదితర విషయాలు తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.




# బ్రిటీష్ అవార్డులకు భారతీయ సినిమా




భారతీయ దర్శకురాలు పాయల్ కపాడియా దర్శకత్వంలో వచ్చిన 'ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్' చిత్రం ఇప్పటికే పలు అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్స్‌లో సత్తాచాటిన విషయం తెలిసిందే. ఇప్పటికే కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌తో పాటు గోల్డెన్ గ్లోబ్స్ పురస్కారాలకు నామినేట్ అయిన ఈ చిత్రం తాజాగా బాఫ్టా (బ్రిటిష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్) అవార్డులలో కూడా సత్తా చాటింది. బాఫ్టా 2025లో ఉత్తమ దర్శకుడి విభాగంతో పాటు బెస్ట్ ఒరిజినల్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ ఫిల్మ్ నాట్ ఇన్ ఇంగ్లీష్ విభాగాల్లో ఈ చిత్రం నామినేట్ అయ్యింది. ఈ విషయాన్ని బాఫ్టా అధికారికంగా ప్రకటించింది. విజేతల జాబితాను ఈ నెల 15న వెల్లడించనున్నారు అకాడమీ నిర్వాహకులు. ముంబయి నర్సింగ్ హోమ్‌లో పనిచేసే కేరళకు చెందిన ఇద్దరు నర్సుల కథ ఆధారంగా వచ్చిన ఈ చిత్రం గతేడాది జరిగిన ప్రతిష్ఠాత్మక 77వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రతిష్టాత్మక గ్రాండ్ ప్రిక్స్ అవార్డును గెలుచుకుంది. మరోవైపు ఈ సినిమాను చూసిన అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ప్రశంసలు కురిపించాడు. మరోవైపు ఈ చిత్రం డిస్నీ ం హాట్ స్టార్ వేదికగా ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది.

# ఎటెళ్లాలో అర్థం కాక...రుక్మిణి వసంత్



కథానాయిక రుక్మిణి వసంత్‌కు సంబంధించిన ఆసక్తికరమైన వార్త ఒకటి శాండిల్‌వుడ్‌లో బాగా హల్‌చల్ చేస్తున్నది. వివరాల్లోకెళ్తే.. ఈ ముద్దుగుమ్మ ఇటీవలే ఎన్టీఆర్-ప్రశాంత్‌నీల్ సినిమాకు సంబంధించిన అగ్రిమెంట్‌లో సంతకం చేసింది. తమ సినిమా పూర్తయ్యేంతవరకు మరో సినిమా చేయకూడదని ఒప్పందం సారాంశం. ఇదిలావుంటే.. దీనికంటే ముందే 'కాంతార-2'కు కూడా సైన్ చేసింది. ఈ సినిమా అయ్యేంతవరకూ మరో సినిమా చేయకూడదని రిషబ్‌శెట్టి ఒప్పందం. దానిక్కూడా ఓకే అనేసి, అడ్వాన్స్ అందుకుంది. ఈ రెండు సినిమాలకే కాక, చిన్నాచితకా సినిమాలక్కూడా ఓకే చెప్పిందట. ఈ సినిమాలన్నీ ఈ ఏడాదే షూటింగ్స్ జరుపుకోనున్నాయి. దాంతో తీసుకున్న డబ్బుల్ని వెనక్కి ఇవ్వలేక, ఎటెళ్లాలో అర్థం కాక, బోనులో చిక్కుకున్న ఎలుకలా ఉక్కిరిబిక్కిరి అవుతున్నదట ఈ అందాల భామ. ఓ ప్లానింగ్ లేకుండా అగ్రిమెంట్లపై సంతకాలు చేసినందుకు అటు ప్రశాంత్‌నీల్, ఇటు రిషబ్‌శెట్టి ఈ ముద్దుగుమ్మపై కోపంగా ఉన్నారట. మరి ఈ సమస్యల నుంచి రుక్మిణి ఎలా బయటపడుతుందో చూడాలి. ప్రస్తుతం ఈ వార్త కర్ణాటక సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నది.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.